శ్రీ

బలజా సౌభద్రీయము.

అనునీ తెలుగు నాటకము.

గోదావరితీరవిశ్వాసరాయపుర

వాస్తవ్యుఁడగు

కస్తూరి శివశంకరకవిచే

రచియింపఁబడియె.

మొదటికూర్పు ప్రతులు 1000

ఏలూరు.

సత్తిరాజు సీతారామయ్యగారి

దేశోపకారిముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడియె.

కాపీ రైటు రిజష్టర్డు.

1903 సం॥

వెల 0-8-0

శ్రీ

బలజాసౌభద్రీయము.

అనుసి తెలుగునాటకము.

గోదావరీతీరవిశ్వాసరాయపుర

వాస్తవ్యుఁడగు

కస్తూరిశివశంకరకవిచే

రచియింపఁబడియె.

మొదటికూర్పు ప్రతులు 1000

వేలూరు.

సత్తిరాజు సీతారామయ్యగారి

దేశోపకారిముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడియె.

కాపీ రైటు రిజష్టర్డు.

1903 సం॥

వెల 0-8-0

394-8132
SIV-B

పీఠిక.

పండితకవులార! నేనీనాటకమాటలకై మిక్కిలిచిన్నతనములో రచియించినదగు
ంచేతను ఇదియేప్రథమకృత్యమగుటచేతను ఇందచ్చటచ్చట తప్పులుకుప్పలుగా నున్నవి.
నుక నేదీనిని ముద్రించక చిరకాలమునుంచి యుపేక్షఁజేసితిని. కాని, నాస్నేహితులు
ొందఱుపండితులు దీనినప్పుడప్పుడు చూచి యిదిప్రయోగమునకు సులభసాధ్యముగా
ండుననియు ముద్రించవలయుననియు నన్నుఁ బ్రోత్సాహపఱిచినందున నేనిప్పటికి నా
ాటకమును ముద్రింపించితిని. మఱియు నీనాటకమునఁ బ్రస్తావనలో 'మొగలితుర్తి పురా
ీశ్వరుఁడగు శ్రీకలిదిండి దైవప్రసాద కుమారలక్ష్మీనృసింహరాజుగారిని సభానాథునిగా
ర్ణించినాఁడను. ప్రబంధములలో నేకాని నాటకములలో నీమార్గమిదివఱకెవ్వరునవలం
ంచియుండలేదు. ఇదిరమ్యముగా నుండునేమోయని యీక్రొత్తత్రోవను వ్రాసితిని.
ృష్ణమిశ్రవిరచిత ప్రబోధచంద్రోదయ సంస్కృతనాటకమునఁ గీర్తివర్మదేవుఁడిటులనే
భానాథుఁడుగా వర్ణింపఁబడినాఁడు పండితులిందలి మత్కృతములగుదోషములనుగ్రహిం
నాకుఁదెలియఁజేసితిరేని వందనపూర్వకముగా నందికొని ముందుముద్రణమున సవరించు
ొనెదను.

21-12-1903
విశ్వాసరాయపురము

ఇట్లువిధేయుఁడు
కస్తూరిశివశంకరకవి.

ఈనాటకమునందువచ్చుపాత్రములు.

పురుషులు.

బలరాముఁడు

శ్రీకృష్ణుఁడు.

సాత్యకి

అభిమన్యుఁడు. కథానాయకుఁడు (బలరాముని మేనల్లుఁడు)

కరిబలుఁడు.
పింగళుఁడు. } ఘటోత్కచపరిచారకులు.

ఘటోత్కచుఁడు. భీమునికొడుకు (రాక్షసుఁడు)

దేవేంద్రుఁడు.

బృహస్పతి.

నారదుఁడు.

దుర్యోధనుఁడు.

లక్ష్మణుఁడు. దుర్యోధనునికొడుకు. శశిరేఖను బెండ్లాడవచ్చినవాఁడు.

కర్ణుఁడు.

వామనభట్లు.
సదాశివుఁడు
జోస్యస్సి } బలరామునిపురోహితులు

విప్రులు మొదలైనమఱికొందఱు

స్త్రీలు.

రేవతి – బలరామునిభార్య

సత్యభామ – కృష్ణునిభార్య

సుభద్ర – బలరామునితోఁబుట్టినపడుచు – అభిమన్యునితల్లి

శశిరేఖ – బలరామునికూఁతురు – కథానాయిక

శీలవతి–చంద్రముఖి-సరసవచన –మధురవాణి –నని రేఖసఖులు

– త్వరగతి – చంద్రిక – సీమంతిని – చేటికలు

శుద్ధపత్రిక.

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
1	13	కుటింబిని	కుటుంబిని
2	27	చందిరాయితుడీశ దైవప్రసాద	చందిరాయిత దైవప్రసాద
,,	19	తారముగ	తారము
3	19	వినీరసంబులటు	వినీరసంబులయి
4	23	రాజ్యము	రాజము
,,	25	నీకుక్రమాగత	నీకులక్రమాగత
5	9	బందెంబ్యోను	బందె లైతినా?
8	13	హాళాయుధ	హలాయుధ
9	1	దేశం	దేశముల
	2	రాజను	రాజరాజను
	3	పుత్రాదిరాజయ	పుత్రాదిచ్ఛత్రరాజయ
10	23	బలిములు	బలియులు
11	24	శ్రమకారిణం	శ్రమకారణం
12	2	తటాబ్ధిని	తటాబ్జిని
	9	ఇల	యిల
13	6	గేవల	కేవల
17	3	భిక్షుకు డైన	భిక్షుకు డైన
18	25	అ ర్తిలి	న ర్తిలి
20	10	కాలకృత్యములు	కాల్యకృత్యములు
	25	మెల్లడించుచున్నది	వెల్లడించుచున్నది
	25	కారణమేమి	కారణమేమి.
21	21	అభిమన్య	అభిమన్యుండు
24	9	ఇప్పుడీసంగతి	ఇప్పుడీసంగతివిని
24	17	గుణగ్రహకురాలు	గుణగ్రాహకురాలు
		నీవనుగ్రహించ	నీవోగ్రహించ
26	23	పచరింమి	పచరింపు
27	13	వటాకుల	వడాకుల
28	3	బూను	బూని
	13	చిత్రైకాగ్రత	చిత్తైకాగ్రత
30	8	సరస	సరసవచన
31	2	పుత్రిక లైన	పుత్రిక వైన

పుట సం	పంక్తి సం	తప్పు	ఒప్పు
	7	మరణశవరణము	మరణశరణము
	17	నెమ్మగము	నెమ్మొగము
32	27	... ...	నన్నూరక విడిచి
33	1	మన్మథకు	మన్మథునకు
38	25	సింహాసనస్థత	సింహాసనస్థ
41	1	... ...	తెరలో
42	6	రాజరాజనుపూజ్యరాజసన్మాన్య	... ...
	16	అడుగూల	అడుగున
45	8	నారప విషయము	... ...
50	26	సిరికి	వీరికి
51	6	పురోహితురాల	పురోహితులార
52	19	రామభొట్లు	రామభట్టు
58	5	శరణు	శరణము
64	3	నాకవపౌత్రి	నాకపపౌత్రు
66	7	బల్లిగుండు	బల్లికుండు
69	7	ద్వారకు	ద్వారకకు
70	4	నారదగురువర్య	గురువర్య
	6	నారదు	బృహస్పతి
71	6	యొల్లైనను	... ...
	17	దల్లి	తల్లి
72	17	ఆయిత్తము	ఆయితము

శ్రీ

బలజా సౌభద్రీయము.

నాంది.

ఉ॥ శ్రీరమణీ ముఖాబ్జ మధుసేవన జాతమదాతిరిక్తఘుం।
కార వచఃపరంపరలఁ గ్రాలెడు నామధుహారిమిమ్ముస్వా।
కారులఁగానొనర్చుతఁదగన్ మధుహారి మరందపానజ।
స్వారవచాతురిం బురువు నన్యముఁ దేఁటిగఁ జేయుఁపోలికన్॥

మఱియు;

ఉ॥ శ్రీనగజాసతీమణి విశేష తమాప్తతఁ గౌఁగలింపుచోఁ।
బూనిక నైక కూపెఁడలఁబొంగుచనుంగవఁ గాంచివైరియా।
కూన శశాంకుఁగొట్టఁజను కోకయుగంబనియెంచి హస్తయు।
గ్మానశశాంకునింగరయుగంబునఁ జన్గవఁబట్టి యాడు శ।
ర్వాణివిభుండు మిమ్ముల జరా మరణమ్ములఁబాపిప్రోవుతన్॥

సూత్రధారుఁడు- (నాందియనంతరమున సభవైపు చెవియొగ్గి) ఓయార్యపుత్రి! మీరుసెలవిచ్చినదివిన్నాను మీయాజ్ఞయెట్లన్నటె! (తెరవంకఁ జూచి)
ఓసికుటింబిని! మాట!

నటి- (ప్రవేశించి) ప్రాణనాయక! వచ్చితిని, ఏమితమయాజ్ఞ?

సూత్ర-ప్రియురాల! సర్వలక్షణ, లక్షితమైన యీసభ చూచితివా? గురుదైత్యగురునయ విద్యావైపుణీ ప్రఖ్యాతి తిరస్కరణపటువిశేష శేముషీసాధ్య వివిధ తంత్రులగుమంత్రులును, వేదవేదాంగాధ్యయన బోధాచరణప్రచారణాది సద్గుణగణ సహితులగు పురోహితులును——

నటి- ఆర్య! ఇంకమీదీర్ఘసమాసవర్ణనాప్రగల్భతఁ జాలింపుఁడు. ప్రస్తుతప్రశంసయేమి

సూత్ర- సూమతులగు హితులునులోనుగాఁ గలిగియొప్పారెడు నీసభకధ్యక్షుండై, తా రా

మండల మండితాఖండ చంద్రుండునుం బోలి భాసిల్లుచు
సీ॥ తనకీర్తి దిక్సతీధమ్మిల్ల సమితికిసరసంపు మల్లికాసృక్కు గాఁగ।
దనప్రతాపంబుమార్తాండ కాండాఖండచండిమోపాధ్యాయసరణిఁజూపఁ।
దనసుందరత్వము ధనదపుత్రాంగజగర్వంబు బూర్వపక్షంబు సేయఁ।
దనధైర్యసాహసదాతృత్వగుణములు బలివిక్రమార్కులనీఁదలఁపుదేఁగ।
లలితసింహాసనంబున వెలయుచుండె (వ్రేలితోఁజూపుచు)
వానిఁజూచితె! కల్దిండివంశవార్ధి
చందిరాయితు దైవప్రసాదసుప్ర
సిద్ధసుకుమారలక్ష్మీనృసింహవిభుని॥

నటి- (సభకలియఁజూచి) నాథ! లోకాలోకపర్వత పర్యంతపర్యటన పటువిశేషకీర్తుల తిరుంపగు నీమహాభాగు నెవ్వరెఱుంగరు?

సీ॥ ఎవ్వాని నామసంస్మృతి కవి శుక పికసంఘంబులకును వసంతబుతువో
యెవనివదాన్యత్వ మవిరతాగత యాచకాళి దారిద్ర్యపంకార్కఘృణియొ
యేనిమృష్టాన్నప్రదానము దీనక్షుధాంబుదతతికిజంఝూనిలంబో
యెవనిసుదర్శనమవనినా శ్రితమనస్తాపనిశాటసుదర్శనంబొ
అట్టికల్దిండివంశపయోంబురాశి
చందిరాయితుదైవప్రసాదసుప్ర
సిద్ధసుకుమారలక్ష్మీనృసింహవిభుఁడు
వసుధనాచంద్రతారముగవఱలుఁగాఁత॥

సీ॥ ఎవనిసౌందర్యవైభవమీజగతిఁబర్వఁ బంచబాణునిరూపుపంచతఁగనె
నెతనివాణీప్రసన్నతనుతి కెక్కంగబొమ్మదేవరపూజమూలవట్టె
నేనిసంపూర్ణలక్ష్మీనిరతాప్తిచే విష్ణుఁడక్కజపాయివెట్టికొనియె
నేవానితీక్ష్ణతకినుఁడోడి మతిచెడిదిరములేకిటునటుఁదిరుగుచుండె
నట్టికల్దిండివంశపయోంబురాశి
చందిరాయితుడీశప్రసాదసుప్ర
సిద్ధసుకుమారలక్ష్మీనృసింహవిభుఁడు
వసుధనాచంద్రతారముగవఱలుఁగాఁత॥

సూత్ర- ప్రేయసీ ! ఆహా ! ఆమహాత్మునిమహానివర్ణించుటచే నిప్పుడుగదా మన కవిత్వము

త్నము ఫలించినది చూడుము.

మ॥ సరణిం దేనికిఁ బూర్వజన్మకృతస చ్చారిత్రమే బీజమున్
పరవిజ్ఞానమె నూతనాంకురము విద్వత్త్వంబె కాండంబు సుం
దరకావ్యంబె నవప్రవాళము నుదన్యద్యోక్తులే పూవులౌ
ధరణిం దత్కవితాద్రుమంబు విలసత్కల్దిండి లక్ష్మీనృసిం
హరసానాయక దివ్యశోభన గుణ వ్యాపారసద్వర్ణనా
పరసాఫల్యము నొందకున్న నకటా వంధ్యత్వముం బొందదే॥

నటి- (సంతోషముతో) చిత్తము సరే ఆయనను జూచినాను తరువాత.

సూత్ర- ఈ కేతకీకుసుమ పట్టణమున వేంచేసియున్న భగవంతుఁడగు శ్రీరామదేవునకిప్పుడు కళ్యాణోత్సవవాసరములగుట నే తత్పురాధీశ్వరుఁడును సభానాథుఁడునైన యీరాజోత్తముని చే నిప్పుడిట్లులాజ్ఞాపించఁబడినాను.

నటి- (ససంభ్రమోత్సాహముగా) ఆర్య ఏమని?

సూత్ర- ఇదిగో వినుము. ఇట్లు, కుశీలవ!

గీ॥ కడఁగి యిప్పుడు కొందఱు కవులు పెక్కు
రూపకంబుల రచియించి రేపు మీఱ
లలితగంభీరశృంగారసులభశైలి
నలరు నాటకమొక్కటి నాడుమిచట॥

చ॥ రవికరనిర్జలీకృత సరస్సులపోల్కి నరమ్యనాటక
శ్రవణవినీరసంబులగు చట్టులు గట్టిన హృత్తటంబులన్
బ్రవిమల గద్యపద్యమృదు నాటకనవ్యసుధారస ప్రవృ
ష్టివలన ముంచి ముంచి మము సేయఁగ దేవరితార్థకర్ణులన్॥ అని

నటి- ఔను, నిజమే!

క॥ పద్యము చదివిన తోడనె
హృద్యము గంభీరమగుచు నెదసర్థము సం
వేద్యముగా వలెనదియన
వద్యకవిత్వంబటండ్రు పండితవర్యుల్॥

మఱియు.

క॥ కదళీపాకంబునెతాఁ
గదియింపఁగవలయునాట కంబునఁగవివే
ఆోదవినవినుసభవారల
కదితెలియనిబాసవోలెవ్యర్థతనొందున్॥

సభానాయకుఁడు రసప్రమాణపారావార పారీణుఁడుగనుకనే యట్టినాటకమునాడఁగోరినాఁడు. మఱియాగణములోని నాటకమెద్ది ?

సూత్ర- (కొంచెమునేపాలోచించి చట్టనచిటికవైచి) ఓభాగ్యశాలీ ! వినుము.

క॥ శశ్వత్ప్రోక్తోపనిష
ద్విశ్వామరవిశ్వవిజిత విధిపట్టణమై
విశ్వేశరాయపురమదె
విశ్వాలంకారమగుచు వెలసెడుఁగాదే ॥

ఆపురంబున.

శా॥ శ్రీమత్కస్తురివంశవారినిధినీ రేజారివిద్వజ్జన
స్తోమానారతసంగపావనుఁడును శ్లోకుండునౌసుబ్బరా
యామాత్యాగ్రణివెంకమాఖ్యసుగుణ వ్యాపారయందున్న నెన్
ధీమంతున్ శివశంకరాహ్వాయులస చ్ఛిత్రపుత్రరమ్యాకృతిన్ ॥

ఆశివశంకరకవిచే నవీనముగఁ గల్పింపఁబడిన బలజాసౌభద్రీయ మను నాటకమభినయించి సభ్యులమనమ్ములు దుర్భరానందసందర్భములగునటులఁ జేయనగును.

నటి- (సస్పృహోత్సాహముగాఁదలయూఁచి) బలే బాగుగ్నాజ్ఞప్తికిఁ దెచ్చితిరి అవును స్త్రీ బాల వృద్ధ పామరజనంబులకుఁగూడ విస్పష్టముగాఁదెలిసి సభవారి నానంద దుగ్ధాంబుధి నోలలాడించునాటకమదియే; తత్ప్రదర్శనంబున నీయార్యమిత్రులసంభావింపవచ్చునుఅందుకు నేనిప్పుడేమి సేయవలయును?

సూత్ర- ప్రేయసీ సర్వఋతురాజ్యమునుసమ్యక్పుష్పిత కుందవకుళ బంధురామోదసంగత గంధవాహఘుమంఘుమితసకల దిక్చక్రవాళంబును, సమస్తజంతుజాలమనోహ్లాదాపాదకంబును, నగు నీవసంతఋతువుఁ గూర్చి నీకుక్రమాగతకౌశల్యము తేఁటపడ శ్రావ్యముగాఁబాడుము.

నటి- చిత్తము (పాడుచున్నది-)

గీ॥ తియ్యమామిళ్ళఁజేరియ దృచ్ఛమీఱి
తమచెలులఁజీరితలిరాకుగము నేటి

పొసగఁ బుంస్కోకిలలు గూయుఁ బుష్పబాణ
జైత్రయాత్రాజయధ్వని చాటుచుండి॥

సూత్ర- (పారవశ్యము నొంది) అహాహా! ఏమి హృదయంగమమయినదే నీ మధురగానము! పుష్పబాణ జైత్రయాత్రాజయధ్వని చాటుచు నెప్పుడో కోయిలలు గూయుచున్నవని వర్ణించితివి కాని దానికన్న మిన్నయగు నిది చూడు

చ॥ పొలుపగు నీదు గానమును పూవిలుకాని రథారవంబటం
చలయికఁ గాముకప్రతతి 'హా', యని మూర్ఛిల్లి దేహమంతటన్
బులకలు చెంగలింపవిరిబోణులకౌఁగిలె రక్షకంబుగాఁ
దలఁచియ దిద్దుపొందమిన దక్షుత మారునిబందెలయ్యెడున్॥

సరే! ఇంక ముందేమి సేయుదము?

నటి- అయ్యో! ఇప్పుడకా దేశివశంకర కవివిరచిత బలజాసౌభద్రీయము ప్రయోగింత మంటిరి! ఇంతలోన మఱచితిరి గా!

సూత్ర- (సవ్రీడావినోదముగా)

గీ॥ మగువరో నీదు గానంపు మధురసంబుఁ
గ్రోలి సభ్యులు మనముల రూఢిదప్పి
పలకపై జిత్రితములగు ప్రతిమలనఁగ
మ్రానువడియుండి రొక్కఁడ నేనకాను॥

(తెరలో మృదంగధ్వని)

సూత్ర- (చెవియిచ్చి విని) అదిగో గానమారంభించినారు. రమ్ము-

నటి- (సస్పృహాశ్చర్యకముగా భుజము తట్టి) ప్రియుఁడా! చంద్రికాచకోరకులకీ రాత్రి రాత్రి సవివాహము జరుగునఁట! మీరేల లక్ష్యము సేయరు?

సూత్ర- ఓసి మూర్ఖాగ్రేసరురాల! చంద్రికాచకోరకసమాగమము విధికృతము కాదె? నీకీ పిచ్చియేమి?

నటి- ఓయన్యచిత్త! అదికాదు, మీయన్న కూఁతురు చంద్రిక మాట!

సూత్ర- ముద్దరాల! నీవు సెప్పిన సంగతి నేనెఱుఁగుదును అయినను మన మీసంగతిలోఁ దటస్థులమైయే యుండవలెను. కాఁబట్టి నీవు ప్రకృతోపయోగమయిన రేవతీ పరిచారిక వేషము ధరించి రంగస్థలము ప్రవేశించవలసియున్న దిఁక రమ్ము.

(ఉభయులు నిష్క్రమించిరి)

ఇది ప్రస్తావన.

శ్రీ

బలజా సౌభద్రీయము.

ప్రథమాంకము.

(రాజాంతఃపురము)

(అప్పుడు చంపకమాల ప్రవేశించుచున్నది)

చంప॥ ఔరా! మొన్న మొన్న వచ్చియు రాని ముద్దుమాటలచే వినువారి చెవుల కానంద
రసము నింపుచుం జిఱుగంతులు వేయు శశిరేఖ కప్పుడ యౌవన దేవత పైకొన్నది!
కనుక నే, నేఁడొక గ్రంథముఁ జదువుచునందు

గీ॥ మరువికారము సర్వసామాన్యమయ్యు
నతివలకు వైవిధ్యములనగ్గలంబు, అను పద్యము రాఁగా

గీ॥ చంద్రబింబోపమేయలసన్ముఖంబు
నందు దరహాస చంద్రికల్ గ్రందుకొనఁగఁ
గేవలంబుగ యాథార్థ్య భావమున్నట్టె
యభినయించెను శృంగార హావవిధుల।

(తలపంకించి) నాకీపిచ్చియేల? ఏవాని యాజ్ఞ ప్రాకృతులమగు నస్మదాదులయందకాక స్వ్వస్వతంత్రులగు హరిహరహిరణ్యగర్భులయందును నిరంకుశ ప్రాభవము గలిగి శాసించుచున్నదో అట్టి యనిర్వాచ్యమన్మథ భగవానుని విలాసమిట్లున్నది. కనుక నీవిషయములో నింత వింతయేల? సరే! ఈ యౌవన సూచనలను బట్టి యే రేవతీదేవియును దనకూఁతునకిఁక వివాహప్రయత్నము సేయవలెననియు నీసంగతిఁ దనపతితో నీదినమునఁ బ్రస్తావించెదననియుఁ జెప్పినది, కాఁబట్టి మనశశిరేఖకు సత్వరంబుగఁ బరిణయంబు కాఁగలదు. నాకు గొప్ప బహుమానమబ్బఁగలదు. (ఉల్లాసముతో) ఔను! కాకేమి? ఎప్పుడు నేలికల శుభోదర్కములే కదా సేవకులకు ఫలదాయకములగుట! (వెనుకకుఁ జూచి) బళే! రేవతీబలరాములును

దూషకుఁడును బ్రవేశించుచున్నారు; శశిరేఖపెండ్లిమాటలువినుటకు నేనీప్రక్కగదిలో నికింబోయెదను. (నిష్క్రమించెను) ఇదిప్రవేశకము-

(అప్పుడుబలరాముఁడును రేవతియు విదూషకుఁడును బ్రవేశించుచున్నారు.)

బల-కోమలీ! ఈదినముననీహృదయమెద్దియో యొకదీర్ఘాలోచనయందుఁ బ్రసక్తము యియున్నటుల నీముఖవైఖరి సూచించుచున్నది, కారణమూహింపలేకుంటిని!

రేవ-నాథా! మీరెఱుంగని కారణములు వేఱేమున్నవి?

మనశశిరేఖకుఁబెండ్లియీడువచ్చినది. ఇకసత్వరముగావివాహప్రయత్నములు సేయవలెను-ఇదివఱకే యాలస్యమైనది. మిమ్ముఁగానట్టు లూరకుంటిరి. మీమగవారెప్పుడునుధన్యులే. స్త్రీజన్మముకడుఁగష్ట భాజనముగద! చిఱుతప్రాయము నుండియుఁ బ్రాణతుల్యముగఁ బెంచుచుంట నెట్టివరుండు నేనుఱునో యనిరాత్రింబవలుకుఁదు గృశించుచుంటి నిదియేనాయాలోచన

బల-అర్ధాంగీ! ఈవిషయమునమనమిరువురమును సమానబాధ్యులమే. నీవువగవనేల నేనీవిషయమై యోచించుచునేయుంటినెచ్చటను సర్వలక్షణసంపత్తిగల వరుండు పొడగానమినింతతడవయ్యె. నయినను.

క॥ అంచితముగబిసినికిరవి
నెంచికుముద్వతికిఁబూర్ణహిమధామునిఁదా
మించుజతకూర్చెనెవఁడో
మంచివరునిఁదెచ్చువాఁడెమనపుత్రికకున్॥

ద్వారపాలకుడు-దేవా! ధుర్యోధన మహారాజునొద్దనుండి యిరువురుబ్రాహ్మణులు వచ్చియున్నారు.

బల-ఏమీ! వారుసర్వజనమాన్యులేత్వరగాఁ బ్రవేశపెట్టుము.

ద్వార- (నిష్క్రమించెను)

విదూ- సరి ఇఁకనేమి? ప్రభువుగారు ప్రస్తుతము పుత్రికకు సత్సంబంధాన్వేషణము సేయుచుండ నిప్పుడె సత్పురుష సమాగమము గూడ సమకూరె. సద్బ్రాహ్మణుఁడనయిన నావంటి సచివుఁడుండ రాజుగారికిప్సితార్థసిద్ధియేలఁ గాక పోవును? హుఁ!

బల- చాలింపుమిఁక నీయాత్మస్తుతి తనుఁదాన పొగడికొనుట మఱియొకతీరుగానుం

డును నీప్రజ్ఞావిశేషములు మేమిదివఱ కెఱుఁగనివికావు-

విప్రులు- (ప్రవేశించుచున్నారు-)

బల- (దిగ్గనసింహాసనమునుండి లేచి) పూజ్యులార నమస్కరించుచున్నాను-

విప్రు- దీర్ఘాయుష్మంతుఁడవు గమ్ము-

బల- అయ్యా మీదర్శనమున మావంశమెల్లఁబావనమయ్యె సర్వధర్మవేత్తలయిన మీయట్టిమహాత్ములసందర్శనము లభించుట మాభాగ్యములు ఫలియించుటగాదే? దయచేసి యీకనకాసనములఁ గూరుచుండుఁడు-

(అందఱుఁగూరుచున్నారు-)

బల- అయ్యా! దుర్యోధనుఁడు సపుత్త్రమిత్త్రకళత్త్రబంధు పరివారముగాఁ గుశలముగనున్నాఁడా?

విప్రు- ఆ- దైవకృపచే సర్వము జయముగనున్నది-

బల- చిత్తము మీరువచ్చినపని సెలవిచ్చి నన్నుఁ గృతార్థునిఁగావింపుఁడు-

గీ॥ పుణ్యపురుషులకార్యముల్ పొందుపఱచి
ప్రీతితోవారుసెప్పెడు నీతిమనుచు
నెగుటిబలమునుధనబల మెఱిఁగియెఱిఁగి
చేయురాజ్యము సంతతశ్రీలనొసఁగు॥

అనిపెద్దలునక్కాణించెదరు-

విప్రు- హలాయుధ నీకంటెఁ బుణ్యపురుషులెవరు? ఊరకమాయందలి భక్తింజేసి యట్లనియెదవు- సంతోషమాయె- దుర్యోధనుడు తనపుత్రుఁడగు లక్ష్మణునకిప్పుడు వివాహముసేయనెంచి యతని కనురూపవతియగు కన్యనెచ్చటను గానక నీపుత్రియగు శశిరేఖ సకలసద్గుణముల నతనికి సమానురాలని విని యామెను దన కుమారునకిచ్చి పరిణయముసేయ నీయనుమతిగొనిరండని మమ్మునీకడకుఁ బంపినాఁడు. దుర్యోధనుఁడు నీవెఱుఁగనివాఁడుగాఁడు జగమెఱిఁగినబ్రాహ్మణునకు జందెమేల యన్నట్లునాతని సంపదవర్ణింప ననవసరమయ్యెఁ జెప్పుచున్నాము వినుము-

గీ॥ తమ్ములందఱునెన్నుదారబలులు
పుత్త్రశతమెంచనేటికిమిత్రసములు
తాననఘరాజరాడ్బిరుదప్రభాసి
సిరులుసంపదలిఁకవేఱచెప్పనేల?॥

అంగవంగకళింగాదులయిన యేబదియాఱు దేశ మానవాధీశ్వరులును; వారివారి శిరోరత్నములచేఁ బాదపీఠ మలంకరింప రాజసభయందుఁ బేరోలగమున్న యా సుయోధనుఁ జూచితివా లేదే? పుత్రాది రాజ్యమ్మనునటుల రాజరాజకు మారుఁడైన లక్ష్మణుఁడును సర్వలక్షణములఁ దండ్రికంటె నధికుఁడు. కాఁబట్టి లెస్సగ నాలోచించినచో.—

క॥ నీపుత్రిన్ శశిరేఖను
రాపుత్రునకిచ్చెదేని రహిదాంపత్యం
బేపట్లం బరికించిన
నాపద్మినిపద్మబంధు లట్టుల నెగడున్॥

విదూ- ఓబ్రహ్మబంధులార! చాలసేపటినుండి మీదుర్వ్యధను సంపదలను గడునెన్నించుచున్నారుగాని మీరాజునొద్ద నావంటి సచివుండొక్కఁడయినఁ గలఁడా!

విప్రు- (చిఱునగవుతో) లేఁడులేఁడు నీయట్టి సుగుణరాశి దొరకుట దుర్లభము గాదా

విదూ- ఇంతస్తుతియున్నన్నే? అహాహా (అనినవ్వుచున్నాఁడు)

బల- ఆర్యులార! నాసర్వస్వము మీకిచ్చిననయిప్పటి నాసంతోషము తీరదు. ప్రస్తుతము పుత్రికకొట్టివరుండు చేకురునోయని యెంతయు వగచుమాకు మధ్యాహ్నకాలచండమయూఖసంతప్తుఁడగు వానికినమృతవృష్టివోలెఁ గడుంగడు నానందమొనగూర్చితిరి- ఆహా! రారాజుతో వియ్యమందుటకన్న నాజన్మమునకు సార్థకమేమున్నది. ఇదిగో నా భార్యతో యోచించుకొని మనవి జేతు-

విప్రు- సందేహమేల? తల్లియనుమతిలేక పిల్లలవివాహ విషయమునుమంతయు నెత్తంజనదు ఏమా?

క॥ లలినెంతయు నవమాస
మ్ములుమోసినను స్త్రకష్టములనొందియున
వ్వలఁగనియ నేకహాయ
మ్మలగుపనులకోర్చుఁ జాతల్లి ముఖ్యముగాదే॥

బల- (ప్రక్కకుఁజూచి) ప్రియురాలా! వింటివా శశిరేఖపెండ్లిమాటలు!

రేవ- (సమీపించి) నాథా! వినుచున్నాను.

బల- మఱినీయభిప్రాయమేమి?

రేవ- (ఒకనిమిషమాలోచించి) ప్రాణేశ్వర! నాకొక్కసందియము మాత్రము బాధించుచున్నది. పాండవులుద్యూతాపజితులయి యడవులకుఁబోవునప్పుడు సుభద్రాభిమన్యులిచ్చట నేనిలిచియుండిరిగదా? అప్పటినుండియు మనశశిరేఖయు నభిమన్యుఁడు గలసియాడుకొనుచుండఁ బ్రజలందఱుఁ శశిరేఖ యభిమన్యుని భార్య యని యొక్కటనొక్క వక్కాణించుచుండిరి. మఱియు నిప్పుడు "పాండవులు కాలముప్పి కానలనుండఁ దోడబుట్టినది, తమయింట జీవనము సేయుచున్నదన్న చులకనచేఁ గదా పిల్లనితరులకిచ్చికొంటిరి!" అను నపవాదము రాకమానదు. ఎంతటివారును లోకులకు వెఱవవలెనుగదా! లోకములోఁ బ్రజలనోర్వ్యకు లోకనిందకే వెఱచుచున్నారు. పరమార్థము దేవుఁడెఱుంగును.

బల- (నిరుత్సాహముతో) అయ్యో! అతిరభసప్రసారముగల సెలయేటి ప్రవాహమునకు బెట్టకొండయడ్డువచ్చెఁగదా! (కొంతతడవాలోచించి)

ఉ॥ మంతనమేమిటో చదభిమన్యునకీయఁగనైన లోకవి
శ్రాంతరమావిశాలుఁడగు రాజకుమారునకీయనైననీ
చింతను నామనంబవుర చేష్టలుపక్కిచలింపదాయయ
స్వాంతముక్రిందుమీఁదులనుగల్గినలోపాశలాకపోలికన్ ॥

(మఱియు నాలోచించి నిశ్చయభావముతో) ప్రేయసీ! నీవిట్లు లోకపరిపాటిచేఁ బలుకుచుంటివేకాని యిందలి పరమార్థము కనిపెట్టలేకున్నావు. లోకములో మేనఱికము నొకవెట్టిచేఁ గొందఱుగుందుచున్నారు. ఎప్పుడుఁ గ్రొత్తసంబంధమున నున్నయానందము ప్రాఁచిన సంబంధమందుండదు. అదిగాక యెంతయుఁ గ్రొత్తసంబంధసంగ్రహము సేయుచుండిననే కాని లోకములోఁ బలుకుటుంబములకైకమత్యము గలుగదు. ఇంకొకటి ఒకగొప్ప పండుగల చెట్టువిత్తనము నాటగా దాని మొక్కదానికన్నఁ జిన్నకాయలు గాఁచును. దానివిత్తును నాటగా దానికన్నను చిన్నకాయలఁ గాచును. ఇటులనే రానురాను బొత్తిగబలహీనమగును. మనుజులును క్రొత్తక్రొత్త రక్తసంబంధము చేఁగదు బలీయులువృద్ధింతురు గాని యేకప్రకృతి రక్తము నేగలవారు మాటిమాటికిని గలయుచుండిరేని గడు బలహీనులు బుట్టుదురు. ఇది ప్రకృతిశాస్త్రమర్యాద. ఇవియన్నియుఁ గాకుండనీయుము శశిరేఖ నభిమన్యునకిచ్చిన నాకుఁ గాని నీకుఁ గాని తెలియుము మన్నటలనదుగనా?

శేష- నాథా! నేను జెప్పునదిఁక నేమున్నది? ఎవరికైనను బిల్లదానికిఁ దగినవరుఁడు దొరకవలెనని కోరికయే కాని వేఱుగాదు కాబట్టి

గీ॥ అత్తగోడండ్ర వైరములప్పుడె చివారఁ
లిరువురకుఁ బ్రాణహానిగాఁ బోనయుక్కుఁ యగు మ
రూపమున మారుఁగోడు చూపరిమన
పుత్రికకు భర్త గావలెను ఖ్యాతిగను॥

తరువాతనో! తమచిత్తము.

బల- (సవిమర్శనముగా) అయ్యలార! వేయు నేల? వివాహకార్యములలో మాత్రము మేనల్లుఁడు గీనల్లుఁడు నను మోమోటమి కట్టిపెట్టవలెను. రత్నమువంటి పిల్లను మేనల్లుఁడని యభాగ్యున కిచ్చి దానికమితిమీరిన దుఃఖము గలుగఁజేసినపాపము చేరౌరవాదినరకములనుభవించుట కంటె లోకాపవాదమెట్లయిన భరింపవచ్చును. లోకులు కాకులువంటివాండ్రు. లోకానుసారము గనడుచువారొక్కరును లేరు. అట్లునడచినేనియుఁ గతిపయదినములలో వాఁడు సర్వభ్రష్టుఁడై చెడకమానఁడు. లోకములోఁ బ్రతిమనుజుఁడును నెల్లయినరోజు గడచుటయుఁ గొంతపబ్బము వెనుకఁ బడుటయు నితరులదోసము లెంచుటయు ముఖ్యధర్మములుగాఁ జూచువారుగాని లోకజ్ఞానము గుణదోషవిచారము; మానుషధర్మజ్ఞత; ఇవిగలవారెక్కడనోగాని లేరు. అట్టిపిచ్చిలోకులని వెదరన్న భీతి యెవరికి? ఇట్లునిందించెడు ప్రతివాఁడును స్వవిషయము వచ్చినప్పుడు వేఱగును. తదితరులు వానినిందించుటకై లోకులగుదురు. అదిగాక యొక గృహస్థుఁడు సమస్తకష్టసుఖముల నెఱిఁగి తనసంసారమును దానుద్ధరించుకొనుచుండ దానిలాభనష్టములతో సంబంధము లేని పయితేఱగాఁ బ్రండఱును సంగతిసందర్భములనెఱుఁగకయే వానిచే యకృత్యములకు వంకలొత్తుచుండుటనీ లోకమునకుఁ గడుదురభ్యాసమయినది. ఇట్టిదురభ్యాసములఁ బోకార్ప సర్వేశ్వరుఁడనుగ్రహించెడుఁగాఁక! లోకోభిన్నరుచిః॥ అనునట్లు లోకులందఱు నొకపంథనెప్పుడును డువఁబోరు. "వృషభస్యత్వత్కింవా కాకస్యాశ్రమకారణం॥ అనునటుల నెద్దుపుండు కాకికి నొప్పియా? కాఁబట్టి చిరంజీవియగు లక్ష్మణునకు నాకూఁతునిచ్చెదను దయచేసి యిప్పుడు శుభముహూర్తనిశ్చయము నేయుఁడు.

విప్ర- (ఆలోచించి) ఎల్లుండి తెల్లవాఱుజామున తారాచంద్ర బలములైనపద్యములుగ సు

స్నవి. అదియేమంచిముహూర్తము.

బల- సరే అటులయినమీరప్పుడు తప్పకరావలెను. ఇదిగో ఈకర్పూర తాంబూలమందికొనుండు. (ఇచ్చుచున్నాడు)

విప్రు- (పుచ్చుకొని) దీర్ఘాయుష్యమస్తు. ఇంకమాకుసెలవొసంగుము.

బల- చిత్తము. దయనుంచుఁడు.

(తెరలో వైతాళికుఁడు)

చ॥ పొలములనుండికర్షకులు పోయెదరిండ్లకుసైచకొండకున్
గోలఁకులడస్సివారిఖగ కోటితటాబ్ధినిచేరుమండెనీ
ఇలనినుఁడుగ్రతేజమునవేఁచుచునుచ్చనుబొందివెల్గగా
ఖలనివహంబువోలెనతికార్శ్యమునొందెడునీడలిప్పుడున్॥

బల- (పైకిఁజూచి) ఓహో! మధ్యాహ్నమైనది. నేనునభ్యవహారాదికృత్యముల నిర్వర్తింప నేగదను. (అందఱునిష్క్రమించిరి.)

ఇది ప్రథమాంకము.

శ్రీ

బలజా సౌభద్రీయము.

ద్వితీయాంకము.

రంగము-కృష్ణమందిరము.

(అప్పుడు పరిచారకుఁడు ప్రవేశించుచున్నాఁడు-)

పరి-(ఆకాశమువంకజూచి) ఆహా! సర్వధర్మములను సంపూర్ణముగ నెఱిఁగినట్టి పెద్దపెద్దలే సత్యముతప్పుచుండనిఁక నస్మదాదుల లెక్కయెక్కడ? బలరాముఁడు తనకూతుఁ శశిరేఖ నభిమన్యునకిచ్చెదనని తొలుతనుండియు వచించుచుండి నిప్పుడు దుర్యోధనుఁ డడుగఁ బంపఁగనే యుబ్బి వట్టివెంగలియై పిల్లను లక్ష్మణునకిచ్చెదనుగాని యభిమన్యునకీయనని గంతులు వేయుచున్నాఁడు. కేవలధనమునే కోరినాఁడుగాని గుణదోషముల నెంచినవాఁడుకాఁడు. పాండవులు సర్వదేవతా ప్రసన్నతగలవారు. ఈకార్యముగువఱకును నాకు నమ్మకముచాలదు. ఊఁ! ఇంతకొక పరమార్థముగలదు.

క॥ కాఁగలకార్యములన్నియు
సాగకమతిమానవల్ల సరసిజభవుఁడే
యేగడియకేదిగూర్చునో
బాగుగయోచింపధర్మపద్ధతినెపుడున్ ॥

(తెరలో)

సాధు! దాసీపుత్ర! సాధు! క॥ కాఁగలకార్యములన్నియు॥ వను పద్యము మరలఁజదువఁబడుచున్నది.

పరి- ఓహో! మనప్రభువగు శ్రీకృష్ణభగవానులు సభామంటపమలంకరింప దయచేయుచున్నారు? నేను నాయన పార్శ్వవర్తినయ్యెదను- (నిష్క్రమించెడు)

ఇతిప్రవేశకము.

[అంతట సత్యభామాద్వితీయుఁడై శ్రీకృష్ణుఁడు ప్రవేశించుచున్నాఁడు-]

కృష్ణు-సాధు! దాసీపుత్ర! సాధు! (క॥ కాఁగలకార్యములన్నియు॥ ననుపద్యమును ; అలఁ బఠించుచున్నాఁడు-)

పరి- అయ్యా! ఇదిగో యాసనము నిందుదయచేయుఁడు.

ఉభయులు-(కూరుచున్నారు.)

కృష్ణు-(ఆకాశమువంకఁ జూచి తలపంకించుచు) ఆహా! సర్వలక్షణసంపన్నుఁడును మేనల్లుఁడునగు నభిమన్యుఁడుండ మాయన్నగారికి లక్ష్మణుఁడల్లుఁడుగావలసి వచ్చెఁగా!

సత్య- నాథ! గీ॥ కూఁతుఁగలవారలవ్వలఁగూరుచుండ
వారికోరికలన్యునివలననుండ
నిట్టినిష్ఠురవాక్యములిచటమీరు
పన్యసించుటవలననౌఫలమిఁకేమి॥

గీ॥ అలధనంజయసుతుఁడు మేనల్లుఁడగును
మీకుసోదరికిసమముగ మేఘవర్ణ
అట్టియెడధర్మముల్వలఁగట్టివార
లుండమీరిట్లుపల్కుటయుక్తమగునె॥

అదియునుఁగాక యభిమన్యునిప్పటిస్థితిఁజూడఁ; బూజ్యులయిన బావగారి యుద్రేకముఁజూడ; శశిరేఖ నభిమన్యునకుఁ గూర్పఁబూనుట పట్టి వెఱ్ఱితనము.

(తెరలో)

మత్తకోకిల-ఎన్నిమాయలుగల్గుచుండెనిదేమిచిత్రమొ! చూడఁగన్
జిన్నిప్రాయమునుండినాకలసీరిపుత్రికకోడలా
నన్నమాటలుకల్లలై యిపుడద్భుతంబులువుట్టెనే
నెన్నఁడైనను నెగ్గొనర్చితినే మొసీరికిదైవమా॥

కృష్ణు-(చెవియిచ్చివిని) అక్కటా! సుభద్రవచ్చుచున్నదిగదా! ఈపెకీసంగతి యింత లోన యెట్లుతెలిసినదో; ఈపె నెట్లూరడింతును?

సుభద్ర-(నిట్టూర్పువిడుచుచుఁ బ్రవేశించుచున్నది-)

కృష్ణ- సోదరీ! ఎల్లప్పుడుఁ గలకలఁ దేలియుండు నీముఖంబీదినమున బొత్తిగఁ గలకఁ బాసి ఛిన్నపుచ్చుకొని కడుదీనత్వమును సూచించుచున్నది?

సుభ- నావంటిమందభాగ్యురాలికి దీనత్వముగాక ధీరత్వమెట్లువచ్చును.

కృష్ణ- దుర్వారదైవదుర్విలాసముచే నీభర్త కాంతారసంతానములఁ గ్రుమ్మరుచున్నను నీవు ఖేదపడియెదవని చింతచే నెంతయు జాగరూకతతో నున్నవారము గాని వేఱుగాదు. అట్టియెడ నీవింతవంతనొందుటకుఁ దగిన నూతనకారణమేమి?

సుభ- అబ్బ! ఏమియు నెఱుఁగనివానిఁబోలి యెంతచిత్రముగా నటించెదవోయి! శశిరేఖను లక్ష్మణునకిచ్చెదరఁట గా! (కన్నీరు పయ్యెటనొత్తికొనుచు) కాలవశమున నా భర్త యడవులఁబడి తిరుగుచున్నను లక్ష్మీసమానురాలయిన యీపిల్లను జూచుకొని రోజులుబుచ్చుచుంటి నట్టియెడ నామనోరథము అన్నియు నడఁగె- నా కొంగుమాట వోయె. హా! పాపఁపుఁ గాలపురుష! సాధుబాధక! ఆహా?

(యేడ్చుచు క్రిందఁ జతికిలఁబడుచున్నది)

కృష్ణ- (లేవనెత్తి సేదదేర్చి) అమ్మాయి! ఇంతవెఱ్ఱిదానవయితివేమి? నేనుండ నీకుమరియొకలోటు రాఁగల్గునా?

సుభ- ఔను ఇదివరకు నేనట్లే నమ్మియుంటి అదియంతయు నేడు చివరదినరేకాని, బలరాముని కడ కొకసారి వోయి సందేహనివృత్తిజేసికొని యవలసినమాటలని వత్తమా?

కృష్ణ- ఆక్షేపమేమి? పోదమురమ్ము- (ప్రక్కకుఁజూచి) సాత్యకీ!

సాత్యకి- (ప్రవేశించి) అన్నా ఏమితమయాజ్ఞ.

కృష్ణ- బలరాముఁడు శశిరేఖ నభిమన్యునకీయననెనఁట! కనుఁగొందము రమ్ము.

సాత్యకి- (సక్రోధవైవర్ణ్యముగా) ఇదిగో సర్వసిద్ధుఁడను-

అంపఱు (నడచుచున్నారు)

పరి- అయ్యా! ఇదేబలరామ సౌధము-

అందఱును బ్రవేశించిరి-

రంగము- బలరామాంతఃపురము.

(బలరాముఁడు సింహాసనస్థుఁడైయుండఁ గృష్ణుఁడును సాత్యకియు సుభద్రయుఁ బ్రవేశించుచున్నారు-)

బల- కృష్ణా! ఈయాసనమునఁ గూరుచుండుము- సాత్యకీ! నీవునిట్లు గూరుచుండుము-

సుభ- (తనలో) ఏమి యీ విచిత్రము! ఇదివరకెప్పుడు సత్యానందముతో నుండు నీతఁడీ
దినమున నన్నుఁజూచి తూష్ణీంభావమును వహించినాఁడే! తిట్టినఁగుద్దినట్లు నే వ
చ్చినకార్యము గ్రహించినాఁడు గాఁబోలు! ఔర!!

కృష్ణు- (సింహాసనముపై నొకచేయియుంచి నిలువఁబడి) అన్నా!

కం|| కాఁగలకార్యములన్నియు
సాగకమరిమానవల్ల సరసిజభవుఁడే
యొగడియుకేదిమార్చునో
బాగుగయోచింపధర్మ పద్ధతినెపుడున్ ||

కాఁబట్టి తోఁడబుట్టినది దర్శనమునకు రాఁగాఁ గూరుచుండుమనియైనయనఁ జెల్లదో
అవలవ్యవహారములకేమి?

బల- నేనుగూరుచుండుమని రాజమర్యాదలు జరుపుటకేమి క్రొత్తగ వచ్చినదాయేమి

సుభ- అన్నా! నన్నుఁగూరుచుండుమనిన నతనివాసివీఁగిపోదా? నన్నొకరుగూరుచుండు
మనిచెప్పనేల? నేనుగ్రొత్తగరాలేదు. నేనుగూరుచుండెద. (ఒక్కచోఁగూ
రుచుండి యన్నగారితో నేమోచెప్పబోవుచున్నది.)

విదూ- (తనలో) బలె! ఈయమ్మ వెనుక నొకసారినన్నుఁ గసరివేసినది, ఇప్పుడీమెను వం
చించుటకు మంచిసమయమువచ్చినది. (పైకి) అబ్బ! మనకిప్పుడెక్కడను లేనిపే
దయాపురాలువచ్చెను! ఎవనితోనేకార్యమున్నదో యెఱుఁగకపో-

బల- చాలించుము. తుంటిఁగొట్టినఁ బండ్లు రాలె,ననినీకెందుకీయసందర్భప్రశంస

విదూ- అయ్యో! ఇతఁడేమోమనమాటననుసరించు ననికొని విజ్ఞాపిగితిని. నన్నీమెయెదుట
నేవంచించినాఁడు. ఇఁకఁదలఁదడవికొని మనమూరకుండుటయేపని.

కృష్ణు- అన్నా!

గీ|| చెంతనున్నట్టిస్వీయమానినివిడిచి
పరులపిల్లనకాశించుభంగిసుతను
సర్వలక్షణయుతుఁడునుస్వస్వసుతుండుఁ
బార్థజానకీయనంటివేపరులఁగోరి?||

కం. అదిగాక.

కం|| మేనఱికమ్ముఁదప్పింపఁగమానిలెగుణ

ద్వితీయాంకము.

దోషమంత్రుడు మహితాత్ములిలన్
గానసుతను బార్థజునకు
దానమొసఁగి దానభువినిధన్యుఁడవగుమీ॥

బల- కృష్ణ! నీపక్షపాతపుమాటలు విని నేనెట్లు మోసపోదును?

ఉ॥ లక్షణవంతుఁడై వెలయులక్ష్మణు నెల్లునఁ బోల్చి చెప్పెదా
భిక్షుకుఁడైన పార్థజునిఁ బెద్దగఁ జెప్పెదవిక్షువంచు నీ
పక్షమె చూతుగానియతివన్ దగుభర్తను సూపఁ జూడవీ
సుక్ష్మియె? కాక; సోదరునికూఁతుర దేడఁ బ్రివ్యలెచ్చటన్॥

క॥ తాఁదాల్చినకుండేటికిఁ
బాదములిలమూఁడఁటంచుఁ బల్కుడుభంగిన్
బీదయగుపార్థుపట్టిని
సోదర! కురునూనుఁ బోల్పచోద్యముఁగాదే॥

క॥ నవమద్రసభత్స్యాన్నము
లెపఁడావలఁద్రోసిగంజి నేకోననెంచుం
భువివాఁడులక్ష్మణునివిడి
వివరింపక పార్థజునకుఁ బిల్లనొసంగున్॥

కృష్ణు-(సుభద్రవంకఁ జూచుచున్నాఁడు.)

సుభ- అన్నా! గీ॥ ప్రాణనాథుఁడుమఱఁదులు బావలెల్ల
విధివశమ్మునఁ గానల వేఁగుచున్న
మీఱుసిరిగల్గియిటులుండ మీరునాకు
దిక్కటంచునమ్మితిఁ ద్రికరణముగ॥

చ॥ పురజనులందఱుం జెలఁగి పూర్వమునుండియు నీతనూజనా
పసుతు భార్యయం చనని వారణవాక్కులఁ బల్కుచుండిరా
పరువునునిల్పి యన్యునకు పన్నిలకుప్పను పెండ్లి సేయఁగన్
మరలకసాదరంబుగ నుమా యభిమన్యునకీయుటొప్పగున్॥

క॥ చెల్లెంద్రమాటలన్నలు
చెల్లించుట లెస్సయగుటఁ జిరజీవుఁడు మే

నల్లుండభినుమ్యనకును
బిల్లందయచేయుమదియెుబ్రీతియనదగున్॥

క॥ ధనవంతులయినవారికిఁ
దనయలనెవరైన వొసఁగొదరదిఘనంబే
పెనుబీదవానికిచ్చిన
ఘనునకెయిహాపరములందుఁగల్గుశుభంబుల్॥

బల- ఆహా! ఎంతచిత్రమైన మాటనువింటిని నేడుసుభద్రా! ఏదీ! ఇప్పుడునీవుపలికిన ముద్దుమాటలుతనివితీఱలేదింకొకమాఱువచింపుము చెల్లెలా! నీకొమరునకునాకూతునీయవలయునో! నీవసిగ్గెలలేదు! ఆహా! పాడులోకము! తమకోరికఁ జెల్లించుకొనువిషయమున నీప్రజలకుఁయుక్తాయుక్తములుతోఁచవుగదా! రత్నమువంటిపిల్లనుగొంతుగోసినీకొడుకునకుఁ గట్టిపెట్టక పోయినలోటేమి? నీకొడునకుఁ బెండ్లికాకపోయిననెవరికిచింత? ఏమిమునిఁగిపోయె! బాగుబాగు! నీకోరికఁ జూడనందనిమ్రానిపండ్లకఱ్ఱులుసాచుటగానున్నది. లోకములోనొకముష్టివాఁడు తొలుతగుప్పెడుభిక్షమనుచువచ్చి యొకగడియ కూరుచుండనిచ్చిన భోజనాధికారియగును. అట్లున్నవి నీయడియాసలు!

మత్తకోకిల॥ కూఁడుగుడ్డలతోడఁదృప్తిలికూర్మినుండక పైపయిన్
గోడలంచువచించెదొబలె! కొల్లబోవునెభాగ్యముల్
చేడె! యేదగృహప్రవేశముసేయఁజేతువెకోడలన్
జూడఁజూడఁగనిట్లుదోఁచెను! చోద్యమయ్యెఁగనుంగొనన్॥

గీ॥ కామధేనువునింటనుగట్టిపెట్టి
కట్టెలకుఁబ్రాకులాడెడుకరణిఁదోఁచు
యక్షరాట్తుల్యులక్ష్మణునవలవిడిచి
కొండద్రిమ్మరియగుపార్థకొడుకుకీయ॥

సాత్యకి- (చిఱ్ఱునలేచి) అన్నా?

ఉ॥ అర్థిలిలేనిచోసుతనువాకపపాత్రునకీయనంటివా
దుర్మదులైనకౌరవులస్తోత్రముసేయుచుఁబెద్దసేపున
త్కార్యులఁబాండుపుత్రులనుగాఱులు పల్కసహింపవచ్చునే

ధర్మనిధాన! నీరసనదాల్చెదు నెట్లుమహాత్మదూషణన్॥

సుభ- (దైన్యముతో) అన్నా!

సీ॥ మృగరాజవిక్రములగుపాండుపుత్రులనెడఁబాసి మీయింటఁగడుపుఁగూఁటి

కిటులుంటచేఁగదా! యింతిపలుచనైతినైనఁబో చెల్లెలనగుటఁగానఁ

దప్పేమియన్న నాతనయుఁడు లెస్సైనఁగోడలేరాకుండఁగొల్లవోనె

మున్నునీవాడినవన్నియేమాయెనుదత్తాపహృతికంటెఁదప్పగలదె

తీతినిదుశ్చింతులెద్దానిజేయఁదగరు

చెల్లబో! నేనుబోయెదసిగ్గువచ్చె

నింకనీవునుకురురాజునేకముగను

కట్టఁగట్టుకవేఁగిలాడుఁడుట్టిగట్టి॥

విదూ- హలాయుధ! ఏడుతెరములనాటి తోడఁబుట్టినపడుచు కనులఁదడిపెట్టిన దండె

మునమున్న వస్త్రములగ్గినంటుకొన్నవఁట సుమీ!

సుభ- (కృష్ణునితో) అన్నా ఇంతేకద!

కృష్ణు- నే నేమిసేతునమ్మా?

గీ॥ నేనుబల్కెడుమాటలు నీళ్ళకన్నఁ

బలుచనగఁజూచియిప్పుడుఁ బల్కెసీరి

పాండవులయెడనాకెప్డు పక్షమంచు

గాననేనేమిసేతును కన్యపట్ల॥

మాయన్న నాకెప్పుడును పాండవపక్షపాతియనియే పేరుంచినాఁడు- నావలన నగున

దేమియులేదు- నీవదిక్కుగల చోటికిఁబొమ్ము-

బల- అబ్బ! కృష్ణునకెక్కడనులేని పౌరుషమువచ్చినదే!

కృష్ణు- సహోదరిసముఖమునకు వచ్చిన నాపై నతికఠినోక్తుల నొప్పించి పోనాడినమీ

యట్టి ధర్మవర్తనులకుఁ బౌరుషముగాని ధర్మవర్తనులగు పాండవులయెడ ప

క్షమువహించిన నాకు నిజముచేతఁ బౌరుషముండుటతప్పే.

విదూ- వహ్వావ్వా! కృష్ణుఁడు నామనసునకు వచ్చినవాఁడు తనలో (బెల్లముగొట్టిన

రాయివలె హలాయుధుడూరకుండెను. ఏమనునోచూచెద)

బల- (కోపముతో చేతులుచాచి) వాసుదేవ ఈపె నర్జునునకిచ్చి యింతగాననుభవిం

చిత్రమి- ఇఁకశశిరేఖ నభిమన్యునకిచ్చి రెండుచేతుల జుట్టైదవుగాఁబోలునేమి !

కృష్ణు- అన్న ! ఇష్టస్వాశీకర్తనను కార్యములయందు దోషారోపణముఁ జేయుటకుఁగా [illegible] శో, నే- ,,అశంసర్వత్రనర్జయే,, త్తను న్యాయమున సుభయందతి [illegible] యందును కావున నది వర్జనీయము కాదే ?

(తెరలో)

చ॥ కిలకిలమంచుఁ గూయుచును గిములఁజేరెడుఁ బక్షిసంఘముల్
లలనలు మెల్ల మెల్ల నలంకరణక్రియలన్ మెలంగెదర్
చెలువుఁడుసత్పథానుగమశీలుఁడు చల్లనిరాజువచ్చునం
చలరుచుఁ బూర్వదిగ్వనితయానన మందను రక్తిఁజూపెడున్ ॥

బల- (సక్రోధసంభ్రమముగా) ఇఁక సాయంకాలమయినది కాలకృత్యములకను నే నేగెదను-

(నిష్క్రమించెను.)

కృష్ణు- బాగుబాగు ! (తలయూచి) సుభద్రీ ! నేనును కాలోచిత కృత్యములఁ దీర్పఁ బోయెదను నీవు వగవకుండుము- నీబిడ్డఁ డెండ్లికాకపోదు- నీకోరికయెట్లో నట్లు జరగఁగలదు- నీవు ధైర్యముగా నుండుము- సేవక ! మార్గము !

సేవ- అయ్యా ! ఇట్టిట్లు-

(ఉభయులు నిష్క్రమించిరి-)

(తెరలో) పంచచామరము-

బళే ! పసందు మేల్ శబాసు పార్థనందనుండుకా
నలందు వ్యాఘ్ర సింహ ఖడ్గ నాగశల్యపోత్రులం
బోలోపాలం మఁబట్టిచావ మోఁదిశౌర్యమూర్తినా
విలక్షణంపు రూపుదోఁప వేటనుండి వచ్చెదున్ ॥

సుభ- (చెవియిచ్చివిని) అదిగో నాకొడుకు వేఁటనుండి వచ్చుచున్నాఁడు ! ఇప్పటి మాటలతని కెట్లుచెప్పుదును-

అభిమన్యుఁడు- (ప్రవేసించి కొంచెము సేపుజూచి) అమ్మా ! నీముఖవిలాసము మిక్కిలి విచారమును మెల్లడించుచున్నది- కారణమేమి ?

సుభ- (మోమువంచి యూరకున్నది-)

అభి- (సమీపించి) తల్లీ ఒకవేళ నపవులలో శ్రమలఁబడు నాపితృజనముకడనుండి యే
మియు వర్తమానము దెలియలేదుగద (తొందరపాటుతో) వారికిక్షేమమేకద !

సుభ- (ముఖముప్రక్కకుఁద్రిప్పుకొను చున్నది)

అభి- (తనలో) అయ్యో ! ఈపె యేసంగతియుఁ జెప్పకున్నదేమికర్తము ? (కొంచె
ము యోచించి) కాని ! నాపితృజనము క్షేమముగనేయున్నారు- లేకున్న నీపె
యిట్లుండదు- నాపైనేదేని కోపకారణమున నిట్లున్నదిగాఁబోఁచెదను- (తల్లి
పాదములపైఁబడి సబాష్పగద్గదికముగా) జననీ !

సుగంధి॥ చిన్నిగోలనైననన్నుఁ జిక్కుపెట్టఁబాడియే
యెన్నఁడైననీకుమాట నేనొనర్చినాడనే

సుభ- (కోపముతో నభిమన్యు నావలసగంటి తాను విముఖముగాఁదిరిగినది)

అభి- (లజ్జాక్రోధములతోఁ జివాలునలేచి)

సుగంధి॥ అన్న కన్నతల్లికిట్టు లాగ్రహంబుఁ జెచ్చియుం
కెన్ని సేయనేమిలాభమీయసుల్ త్యజింతుఁ ఛీ ॥

— (అనియొఱలోని కత్తిఁబెఱుకుచున్నాఁడు-)

సుభ- (దిగ్గనలేచి) అయ్యయ్యో ! దుందుడుకు ! త్వరపడకుము ! త్వరపడకుము- (అని
యొక్కయొఱకఁ చేఁ జేయిపట్టికొన్నది)

అభి- (రోషముతోఁ జేయివదిలించుకొనఁజూచుచు) అమ్మా ! మాతృదేవతానవహ్యావ
ర్తునుఁడగు నీసుతుని మఱియొకతీరుగానిమ్ము-

సుభ- అబ్బాయి ! నీకోపమెంతమాత్రమును లేము శాంతించుము-

అభి- అటులయిన మఱినీవిచారకారణమును జెప్పుము-

సుభ- (నిట్టూర్పువిడుచుచు) కుమార, అభిమన్యు-

చ॥ అలశశిరేఖనీకుఁ బ్రియురాలని నేమనమ్మియుంటని
న్నలరఁగజేసి కౌరవుల కర్పణసేయఁగఁ బూనెసీరి యా
ఖలునకు నెన్నఁడైన నపకారమొనర్చితినన్న లేదు సా
మ్ములమధిఁగోరివారలకుఁ బుత్రికనీయఁగనుద్యమించెమా ॥

అభి- (విఱుగగపుతోఁగూడిన నైరస్యముతో) తల్లీ ! ఘోర ! ఎంతవెట్టిదానవైనీవు
క్షోభించి నన్నుక్షోభ పెట్టితివి- బలరాముఁడు తనగర్భవాసజనితయగు శశిరే

ఖను దనకిష్టమయినవారికిచ్చుకొనుపట్ల నీయాటంకమేమి ?

సుభ- అదిగాదు కుమార ! బలరాముఁడు పిల్లనీననుట యెట్లున్నను నన్నీ దేహము

డువఁదగినన్ని కాఱులాడినాఁడు ఎట్లు వగవకుందును- ఆమాటలువినుము-

బెట్టిన కూడును తానిచ్చిన గుడ్డను కట్టి మూలనుండక సకలైశ్వర్య సంపన్ను

లగు తెంకూతును నేకోడలనుట తప్పట- కొండద్రిమ్మరియగు నీతండ్రితో వి

మంచుట కాముధేనువను బోనాడి కట్టె లమ్ముకొనినట్లట వేయేల అన్నమా

లన్నటులేజెప్పెదవినుము. (కూడుగుడ్డలతోడ, నవరసభక్ష్యాన్నము కామధే

నింట నచుపద్యములనుజదువుచున్నది-)

అభి- (పాముపలెబుస్సకొట్టి యతికష్టముతోఁ జెవులమూసికొని)

గీ॥ అక్కటా! పాపియాసీరియాడినట్టి

ప్రల్లదంబులనేలనాయుల్లమవియ

వేలువేలుగఁజెప్పెదుపీనులెంతో

తూఁట్లుపడనిట్లనెనెనిన్నుదుర్మదమున॥

(మల్లఁజఱచి)

పంచచామరము॥ సరే! సరోజనేత్రినీయసాగకున్నఁబో! బలే

దురాత్ముఁడౌసుయోధనుఁ నుతుల్ కడంకఁజేసియా

పరేతరాట్సుతాఁడులఁ బ్రభాకరాగ్నితుల్యులన్

గరంబునిందసేయనేమికారణంబొ చూచెదన్॥

మ॥ బలరామాదులుయాదవుల్ మఱియునా పాపాత్ములౌ కౌరవా

ఖ్యులునీరేజభవాదిసర్వదివిజుల్ ద్యోలోకముంభూమియున్

బెలుచందాకినరూపుమాఁపిజనకుల్ ప్రీతిల్లగానిప్పుడా

లలనంజేకొనిపెండ్లియాడెదనువాలాపందఱున్మెచ్చఁగన్॥

(అనిధనుష్టంకారము నేసిపోఁబోవుచున్నాఁడు)

సుభ- చేయిపట్టుకొని

గీ॥ కొడుక! నీవిప్పుడేగమ్మాఖులుగణింతు

[illegible]! గయ్యాళియాసుభద్రమ్మయనుచు

బిల్లనీనన్నఁబోయెఁబో! చెల్లుగాక

మామపైఁగత్తిఁగట్టుటమానుతండ్రీ.?

అభి- పెనిమిటినివిడిచిపుట్టినిల్లేసౌఖ్యదాయక మనియెంచుమూఖులు లోకములోఁబలు
కష్టములనొందెదరుసుమీ?

గీ॥ “భర్తకైయగ్నినైననుబడఁగవలయు” ననున్యాయమెఱుఁగవే

సుభ- నాయనా! ఇందునాలోపమేమియులేదు. నేను వెంటవచ్చెదనని యెంతవిలపించినను నిసుఁగువైననీసంరక్షణమునకై నన్నిచట నుండుమని నీతండ్రినాకాజ్ఞ ఇచ్చినారు.

పరిచారిక- అమ్మా! భోజనసమయమయినది దయచేయవలెను.

సుభ- కుమారా ప్రాతఃకాలమున భుజించివేటకయి జని అలసివచ్చితివి- ప్రొద్దుపోయినది భుజించినవెనుక యోచింతములెమ్ము-

(అందఱు నిష్క్రమించిరి)

ఇదిద్వితీయాంకము.

శ్రీ

బలజా సౌభద్రీయము.

తృతీయాంకము.

రంగము-శశిరేఖాంతఃపురము.

(అప్పుడుచంపకమాలప్రవేశించుచున్నది-)

(తలపంకించుచు) ఔరా! ఇంతలేపి శౌర్యములుండునుగాఁబోలు! నిన్నరాత్రి సుభద్ర; కాముపతోఁగూడ నెచ్చటికోఁ బోయినట్లు వదంతికలిగినది. ఎచ్చటికోయేమి? పాండవులకడకేకావచ్చును. ఔను! కాకేమి? బలరాముఁడాడిన మాటలకు సుభద్ర యింకయుఁ బరమశాంతురాలుగనుకనే యోచించుకొన్నది మఱి నాబోటిదిగావలసినది! అప్పుడ ప్రాణత్యాగముచేసియుండును! పోయెఁబో! ముందీసంగతి శశిరేఖ వినినంతనే యాపెనెట్లుపట్టఁగల్గుదుము దైవమా! ఇది వఱకే యభిమన్యుని మనసుదీఱ తలఁచు చూడనైతినని కడువిలపించుచున్నది. ఇప్పుడీసంగతి మఱియు మిక్కిలిగాఁ బొక్కునుగద! కానిమ్ము! ఎల్లెట్లోజరుగగలదు. (ప్రక్కఁజూచి) అదిగో శశిరేఖ సఖీసహితముగా నీవైపునకేవచ్చుచున్నది. నేనింకొకదెసకేగెదను. ఈసంగతివానోటఁజెప్పలేను-(నిష్క్రమించెను)

ఇదిప్రవేశకము.

(అంతటశశిరేఖయు సఖులును బ్రవేశించుచున్నారు)

శశి- సఖీ! శీలవతీ! ఈమధ్య నాహృదయమేమో వాచామగోచరమయిన యవస్థనొందుచున్నదిగదస్సు!

శీల- చంద్రముఖీ! మనశశిరేఖహృదయసంభ్రమకారణము నీవేమయిన నెఱుఁగుదువే!

చంద్ర- గుణ[illegible]కురాలవగు నీవనుగ్రహించవలెను. నేను వేరునకే పెద్దగా

శీల- అటులయ్యిన నీమగండు మిగుల పన్నోలకుప్పగదా! నీవెట్లు,

మధురవాణి- మీలోనెవ్వారు కయ్యములాడుటయే కాని శశిరేఖ వంత బాపరైరి.

చంద్ర- ఆపనినేవి. నేనలాలుకు తియ్యని మాటలచే సఖురాలి సంగతులు వాపసను

మధు- సరే, నీమాట నేల వ్యర్థము సేయవలెను. నాకిట్లుతోఁచుచున్నది వినుఁడు.

గీ॥ వయసువచ్చినతోడనె వనితలకును
మగనిజతగూర్పరేలకో మహినిబ్రజలు ॥

చంద్ర- (చప్పట్లుగొట్టుచు) ఆ! తెలిసినది! శశిరేఖ మనోవ్యథకు కారణము నాకును తెలిసినది!

గీ॥ బంతులనుమీకసుచములీపగిదినుండఁ
బాపమీబిడ్డ మనసెట్లువశమునొందు ॥

శశి- (కోపముతోఁగూడిన చిఱునగవుతో) మదనికలార! మీతోఁజనవిచ్చి ముచ్చటించుట నా చేతప్పు.

శీల- అబ్బ! మన స్త్రీజనమునకున్న మహాధనమే యీబెట్టు! తల్లిపుట్టిల్లు మేనమామకె యెఱుక యన్నట్లు నీకక్కజిత్తులన్నియు నాయొద్దనా శశిరేఖా! విను మఱి-

గీ॥ బలియుఁడునురూపవంతుఁడు భాగ్యశాలి
యైనమగనినిగూడిసౌఖ్యంబునొంద
నమ్మరో! చిత్తచాంచల్యమావటుంట
నిమ్మహిదుగ్ధసాగరనిభమ్ముగాదే ॥

శశి- (అతిమోదమ్ముతోఁబారవశ్యమునొంది) అమ్మలార! చల్లకువచ్చి ముంతదాఁచ నేల? నేనును నాప్రాణనాథుఁడైన (నిట్టూర్పుపుచ్చుచున్నది-)

శీల- చెప్పుము- చెప్పుము- అభిమన్యుఁడును-

శశి- (లజ్జాహర్షములతో) యింతనాటనుండియుఁ గలసి మెలసి యాడికొనుచుంటిమి గద! ఇప్పుడీరాణివాసమను కారాగృహమునఁబడి యామహాభాగునిఁజూడకుండ నెన్నినాళ్లు గడపఁగలనో?

మధు- అమ్మా! ఎప్పుడును సంతతసాన్నిధ్యముచే నంతమోహముండెను. తొలుతనీతీరుగ ననోన్యప్రవశనా కాంక్షదేఁ [illegible] గనుండెను. దైవానుగ్రహము [illegible] గనప్రవసనమానమువన [illegible]

శశి- ఆహా! ఏమి తేనెలొలుకుచు నాపరితాపమణఁచినవే నీతియ్యమాటలు!! ఏమైనను నామనస్సంతకంతకు వశముదప్పుచున్నది- "గతకాలము మేలువచ్చుకాలముకన్నన్" ॥ అనునటుల వెనుకటిదినములన్నియు దాఁగుడుమూఁతలచేతను, గుజ్జనగూళ్ళచేతను, బొమ్మలపెండ్లిండ్లచేతను' అతిసౌఖ్యముగ వెడలింపఁబడినవి- (సబాష్పగద్గదికముగా) ఆదినములిఁకజూడఁబోముగద! ఇప్పుడంటిమో! యసంఖ్యాకములగు మనోవ్యథలునన్ను బాధింపఁదొడంగెను. నాకిప్పుడేమియోగాని మిన్నువిఱిగి మీఁదఁబడినట్లున్నది- ఏమి సేతును?

చంద్ర- ఆశేషజనరంజకంబగు నుద్యానవనమునకుఁ బోవమురమ్ము. అచ్చట సుఖముగఁ బొద్దుపుచ్చుదము.

శశి- సరే, మీయిష్టము- నడువుఁడు.

అందఱును (లేచినడుచుచున్నారు.)

చంద్ర- (ముందుచూచి) ఓహో! సఖీ! ఇదిగోయుద్యానము-

అందఱును-(ప్రవేశించిరి.)

శీల- తరుణీ! నీవలె నేత్రరుణమయిన జిగిగలయీయుద్యానవనముఁ జూడవమ్మా! ఇచ్చట.

గీ॥ బొడ్డుమల్లెలువిచ్చియీభూమినంతఁ
గప్పె సౌరభమదిగాక కప్పురంపు
టనఁటిచెట్లులసొబగునీయందమయిన
యూవువులతోడవియ్యమునొందుచుండె॥

మఱియు శుభసూచకంబులనేకంబులు పొడగట్టుచున్నవి. ఎట్లంటివో?

మ॥ చెలి! చూతారుణపల్లవంబులనుభక్షింపన్ మదంబెక్కి కో
కిలసంఘంబులుదూర్యరావములు నాగిపెట్టనీ తేంట్లువే
శ్యలనన్ "రీ" యని మేళగింపుసలుపన్ శశ్వత్క్వణత్కారముల్
లలిస్వస్తుల్పచరింపువిప్రులనఁగళ్యాణంబునీకొప్పెడున్॥

శశి- (నీరసభావముతో) ప్రియసఖీ! మందభాగ్యులకొక్కెడశుభమ్ము సేసఁగునే? ఈయుద్యానమునఁబ్రొద్దుపుచ్చుటకువచ్చిన నాకిచ్చట నేటికెదుఱీదుటయైనదే!

ఉ॥ చూతములెల్లఁబూయ, సిరిచూలియఘవేరణలేఖవ్రాయనెం
తోతమకంబుమీఱఁబికయూధముగూయ, ద్విరేఫసైన్యముల్

ప్రీతిగ మ్రోయ, నామనస్సుఖస్థితినిమ్ము నెడు మందమారుత
వ్రాతము దేహమంతట ననువహ్నివిధంబునఁ గాక పెట్టెడున్॥

ఆహా! అలబ్ధఫల మనోరథులకివియన్నియుఁ బరమశత్రువులుగదా! (నిట్టూర్పుతోఁ జదికిలఁబడుచున్నది)

మధు- సఖీ! ఇంత చేతఁగానిపని చేయుచుంటి వేమి? మానవతులు తమసౌందర్య సౌశీల్యాదులచేఁ బురుషులు తమకువశులగునట్లు సంచరింపవలయును కాని యిట్లు బేలతనముగా నుండనగునా! (లేవనెత్తుచున్నది)

శశి- (అటునిటుఁ జూచి)

గీ॥ కడఁగి యేడాకు లనఁటిని గాఁగలింపఁ
దాపవిశ్రాంతి యగునొకో! తలఁచి చూడఁ
గాని నాబోఁటిగత్తెకుఁ గష్టమదియుఁ
దాపమార్పంగఁ గల్గుటతలిరుఁబోఁడి॥

(అప్పుడే టాకులనఁటి చెట్టును గౌఁగలించికొని యులికిపడి)

గీ॥ ఉవిద! సల్పఁగ సప్తపర్ణోపగూహ
నము నుదుస్సహతాపోపశమనమునకుఁ
గేవలంబుగ వైరుధ్యభావమొందె
హుతవహు శమింప వ్రేల్చిన ఘృతము వోలె॥

మధు- ఇప్పుడు నాకొక్కయుపాయము తోఁచుచున్నది.

శశి- (తొందరతోడి దైన్యముతో) అదేమో సెలవీయుము తల్లీ!

మధు- ఆఁ! ఏమి యీశశిరేఖయనునయము?

శశి- (కోపముతోఁ బుల్కుబుల్కునఁ జూచుచు) పిల్లికిఁ జెలగాటము నెలుకకుఁ బ్రాణసంకటమునను నట్లు మీరిప్పుడు నన్నుఁ బరిహసింపక మఱేమి చేసెదరుఁ? (కన్నీళ్ల విడుచుచు) మీ రింతే కఠినహృదయులు

మధు- నెచ్చెలీ! కోపము సేయకుము ఎవ్వరికిని యౌవనచాపల్యమే నీప్రియుని యాకృతిని జిత్రపుఁబల్కపై లిఖించి చూచికొందువేని కొంత కాలయాపనము కల్గును.

శశి- (ఆలోచించి) సఖీ! (నిట్టూర్పుతో) అది కొనసాగదే? ఏమో?

గీ॥ వాసియానన మాత్రంబె వ్రాయునంత

గుం డెరోఁగ్లు నియక్కటా! ఘోరముగను
గన్నులను వేఁడిబాష్పములుక్కలఁచివేయఁ
బూను నా మొగమింకెటు పూర్తిసేతు॥

(తలపకించి)

కానిమ్ము! అంతవఱకైన వ్రాసి చూచెదను? (పలకపైవ్రాసి)

ఓహోహో! (అని మూర్ఛబోవుచున్నది)

సఖులు- (పన్నీరుజల్లి లేవనెత్తుచున్నారు)

శశి- గీ॥ తెల్లఁదామరలను నవ్వికొల్లలాడుఁ
బోల్ల సవ్వల్ల భాగ్యమో చెల్ల వినవె
అదియయస్కాంతమాయసమట్టిలాగు
భంగి నా మనసును వశపఱచుకొనియె॥

ఉః- సఖీ! నీవు బొత్తిగనలసియున్నదానవు. కొంచెము సేపీ సెజ్జపై బవళించి నిద్రించుము. చిత్తైకాగ్రతతో నున్న నీకు కలనైనను బ్రియదర్శనమగునేమొ?

శశి- ఉఁ! అదియును నిట్టిదే.

గీ॥ వల్లభుని బాయు దావపావకుని కన్న
నెక్కుడగు వేఁడి మనమును గ్రుక్కఁ జేయ
నెక్కడిదె నిద్రసుఖమేద నింతయున్న
లోపమేమిటఁ గల్గు నెలోల నేత్రి॥

కాబట్టి మనయీయారంభములన్నియు నిఁకనట్టివి. నేనొక్క పరమార్థంబు నెప్పెదవినుండు చంద్రుఁడు లేక కుముదము వికసింపదు. కావున నప్పుడు శరణము వ్రాతియో.

సఖులు- అబ్బ! అట్టులనిమాటెంపంబులు నీవు సేయకమ్మా.

శశి- లేక ప్రియజనగాఢాలింగనసుఖస్థితియో.

(తెరలో) తథాస్తు తథాస్తు

అందఱును (చెవియిచ్చి వినుచున్నారు)

శశి- మన చేటియగు సీమంతిని వలెనున్నది. ఏదో మంచిమాట వినఁబడుచున్నట్లున్నది-

సీమంతిని- (ప్రవేశించి)

గీ = నీకుఁ బెండిలియయ్యెడు నీరజాక్షి
ముల్లిసుముహూర్తమనుచునీ తల్లిఁ న్నుఁ
బెండ్లిసింగారమును జేయఁ బ్రేమమీఱఁ
బోడితెమ్మని నన్నంపెఁ దూర్ణముగను॥

శశి- (నిర్విశేషానందపరవశయై) చేటి! ఈకంకణమును జేకొనవే- (అనియిచ్చుచున్నది-)

సీమం- (పుచ్చుకొని) అమ్మలార! త్వరగా లెండు

అందఱును- (లేచివడుచుచున్నారు)

సీమం- (ముందుచూచి) ఇదిగో గృహము. రేవతీదేవి నీకొఱకై నిరీక్షించుచున్నది.

అందఱును- (లోపలఁబ్రవేశించిరి.)

రంగము- రేవతీదేవియంతఃపురము.

(రేవతికూర్చుండి యుండగా సఖులతోఁ గూడ శశిరేఖ ప్రవేశించుచున్నది.)

రేవతి- (శశిరేఖను కౌఁగలించుకొని) పుత్రీ! ఈదినమొక్కసారి యయినఁ గనఁబడలేదెక్కడుంటివింతసేపు?

శశి- తల్లీ! ప్రొద్దుఁబుచ్చుటకై యుద్యానవనమునకుఁ బోతిని-

రేవ- సరే! ఈపీఁటపైఁగూరుచుండుము నీకలంకరించవలెను.

శశి- (పీఁటపైఁగూరుచుండి) అమ్మా! నాకీపునరలంకారకారణమేల? నేనింతకుముందేకద యలంకరించుకొనినది.

రేవ- అదియంతయు నలంకారము గాదు- ఇప్పుడు నీవు వివాహాలంకృతవయ్యెదవు.

శశి- (తనలో) హృదయమా! ఇఁకనైన స్తిమితపడుము-

రేవ- (అక్షతలు చేతఁబట్టుకొని)

క॥ నీయత్తకడుపుచల్లగ
నాయతమై మాతృగర్భ మదియునునట్లే
యైయెల్లప్పుడొప్పెడుసిరి
రాయానికృపగల్గుఁగాంత రాయరహితమై॥

(అక్షతలు శశిరేఖశిరముపైఁజల్లి) పరిచారకలారా! ఇఁకమీరు మీమీయుత్సవములఁ జేసికొనుఁడు- నేనేగెద.

(నిష్క్రమించెను-)

శశి- సఖులార ! ఇదియ నాకానందసమయము- సరస సల్లాపములతోఁ బ్రొద్దుబుచ్చ రమ్మా.

గీ॥ మనసుకోరికదీఱంగ మంచిసమయ
మిపుడచేకూఱెసఖులెల్ల నిచటనుండి
రహహా ! యీసుఖమునకంటె నరయనెట్టి
సుఖముసుఖమన్ని నెంతురేసుదతులార ॥

మధు- మనసరససరసనుండ సరసములకేమికొదువ.

సరస- (తనలో) ఈమె నాకే తాటియాకులు గట్టుచున్నది- దీనినేరీతినైనను జిన్నబుచ్చెదను- (పైకి) మధురవచనా ! నీపెదవియందేదో గంటుకనఁబడుచున్న దేమమ్మా?

మధు- గీ॥ కల్కి ! రాజిల్కసుధజిల్కఁ జిలికిపలుక
బ్రేముడించిముద్దాడంగఁ బెదవిఁ గఱచె

సర- ఔ ! గీ॥ పక్షులకుఁబండ్లపైఁబ్రియ భావముంట
దొండపండనికాఁబోలు తోయజాక్షి ॥

శశి- సరసవచనా ! మధురవాణి వివాహమయినదిన్నదిగదా నీకీయనుమానమేలనే ?

మధు (రబ్బసముతో) అవునులే నీకును రేపటితో నాయాటంకముతీఱునుగా!

శశి- (వెనుకకుఁజూచి) ఇదిగో మనచంద్రికవచ్చుచున్నది.

చంద్రిక-(ప్రవేశించి) సకియా ! ఏమిచెప్పుదు నీయదృష్టము!

సీ॥ జాకాసనాయిలుబాగుగా మ్రోయంగఁ దూర్యరావమ్ములతోడమించి
తెల్లవాఱినభంగి దిశలెల్లదీపింప వేలుమత్తాబులు వెల్గుచుండ
దేవాంగనాసమదేహాలువేశ్యలు చిత్రలాస్యంబులు సేయుచుండ
వందిమాగధరాజి వందనంబులుసేయ సకలవిద్వజ్జన సహితముగను
విపులరథ హయ గజ సైన్య విస్తరాతి
పాదఘట్టననిర్గతబహుపరాగ
చుంబితాకాశులైకడు సొంపుమీఱ
వచ్చివిడిసిరిసురరాజ వైపువారు ॥

శశి- ఆశ్చర్యమాశ్చర్యము!! పాండవులకును గౌరవులకును బద్ధవైరముకాదటే? అట్టియె

డఁ బాండవకార్యమునకుఁ గురురాజువైపువా, రేలవచ్చెదరు?

చంద్రి- ఇదికడుఁ జిత్రముగ నున్నది! బలరామపుత్రికవైన నిన్ను దుర్యోధనపుత్రుఁడైన లక్ష్మణునకిచ్చుచుండ నిందుఁ బాండవులెచ్చటవచ్చిరి? వారడవులలో నె.

శశి- (వివర్ణతతో) నిజమే నాసఖీ! (తొందరపడుచున్నది)

చంద్రి- నీతో నే నెప్పుడైన నబద్ధము సెప్పితినో?

శశి- (దేహము కంపించినోటఁ దడియారగద్గదస్వరముతో) హా? పాపపుదైవమా! నే నేమి తప్పు జేసితినని నన్నిట్లు మరణశరణముగాఁ జేసితివి? (అని నేలఁబడి యేడ్చుచున్నది)

సఖులు- (నిరుత్సాహులయి విన్నబోయిన ముఖపద్మములతో) అమ్మా! లెమ్ము. ఇంకను విచారించి నిజమును దెలిసికొందము. అంతకు నదియే నిశ్చయమయినచో నిట్టి విరోధులగు ఖలిచంద్రులతోడి పొత్తు నీకేల? మన్ననయేల? ఎట్టులైన నీ కోర్కెఁ జెల్లించెదము లెమ్ము.

శశి- (లేచి) సఖీ! నాకేమియుం గానరాకున్నదిసరే! ఇక్కడకు నామనోరథమింతపూర్తియయినది. మఱి నాప్రాణసముఁడయిన సుభద్రానందనుఁ డెచ్చట నేమి సేయుచున్నాఁడు?

చంద్రి- ఈ వార్తనువినఁగానే తల్లితో నడవులకుఁ బోయినాఁడు.

శశి- కష్టము హాకష్టము! అయ్యో! క్షతముపై క్షారముగూడ పడినదా? ఓప్రియతముఁడ! పూర్ణిమాసుధాంశుని బోలు నీ నెమ్మొగ మిఁకఁ జూతునా?

(అని మూర్ఛబోవుచున్నది)

సఖులు- (అనేకశైత్యోపచారముల సేదఁ దేర్చుచున్నారు)

శశి- (లేచి) తండ్రీ! నీ కెంత విరోధినైతిని! ఓతల్లీ! లోకములోఁ దండ్రులెట్లున్నను దల్లులు పిల్లలఁ బ్రాణతుల్యులుగఁ జూతురని యెదరు. అట్టియెడ నీకును చేదైతినో? సుయోధన! నీకుమారునకు నన్నుఁ గూర్పఁబోవుట కాకిముక్కునకు దొండపండు గట్టుటగదా! లక్ష్మణా! అలభ్యారంభము జుమీ నీకోరిక! హా ప్రాణనాయక! నా తండ్రి ధనికవశంవదుఁడై నన్నీయ ననన్నంతమాత్రమున నన్నుదఱి లేని వియోగసాగరమున ముంచిపోవగునా? నామన సేమికట్టితివి? దానిని నీకిదినట్టి కేయ్యిచ్చియుంటిని కాదా? అయ్యో! మగవారికేస్మికోఁ అట? వారెటులైనఘనులే. (స్వైరలష్యాందోళనముగా) ఓసఖి! ఈ ప్రపంచకమంతయు గాఢాంధతమఃపరిపూరితమయినట్లు

న్నదే. (ఉలికిపడి) అబ్బ! ఏమియీమలయవాతము! నిప్పులుగురియుచున్నది గదా! (దక్షిణదిశోన్ముఖియై) ఓచందనజన్మ! మహాభాగ!

గీ॥ దక్షిణంపు దిక్కు యముననుస్థానమండ్రు
తలఁపనీకును స్థానంబె దానఁజేసి
యేకసంస్థితి నీవోపను దేవఁబోవుఁ
బ్రాణిహింసయె యొప్పుదుఁబనులు మీకు ॥

[అప్పుడు చంద్రముఖినిఁ గాఁగలించుకొని]

పంచచామరము- సరోజనేత్రి రోసఖీ ప్రచండమారుఁడేఁచి యా
ద్విరేఫకీరశారికాదివీరసేన గొల్వఁగన్
గరంబు నాయురంబు నేయఁ గాశరంబు బూనెనో
వరాళివేణి నేవిరాళి బారిఁదాళనేకటా ॥

(ఆకాశము వైపు చూచుచు)

హా! కామదేవ! సంకల్పసంభవ! పుష్పబాణుఁడవైన నీకింతవేఁడి యెట్లు వచ్చినదోయి? నేనొక్కటి యూహించెద.

గీ॥ తొల్లి శివఫాలవీతిహోత్రుండు సోక
భస్మమాత్రుఁడవైతివి భావజాత
దానిలేశము నీవింక దాఁచియుంటి
వేమొ! లేకున్న నీతాపమేలఁ గల్గు॥

(సక్రోధముగాఁ దలపంకించుచు) కానిమ్ము అబలనగు నాశాపమహాత్మము చూడుము!

గీ॥ నీకుపువ్వులతూపులు నేలఁగూలు
నీదుమీనంపుఁ డెక్కెంబు నీటఁగలయు
నీమవిల్లెపుభక్ష్యమై నీరసించు
నాగుదతిఁజేరకోర్తి తెలియవిమార।

ఓరామనోభవ! నీవుపుట్టినిల్లు గుట్టుబెట్టఁజలనట్టు పట్టినకట్టెఁడివి. నామనంబునఁబుట్టి దానినే యాపస్థ చెట్టుచుంటివి, దుష్టజంతువులను పరిపాలనంబు సేయఁజనదు. పాముకుఁ బాలువోసి. పెంచినట్టులఁ బ్రియజనసమావేశాకాంక్షాపరంపరల చేనిన్నుఁ బెంచితిని. నిప్పుపూవు నన్నారకవిడిచిపెట్టెదవా? (అప్పుడు క్రీడాశుకముకనకవంగాయనదిరిపరి) ఓపక్షీ! ఏమి

బాగపవే! చిన్ననాటనుండియు నాచేఁ బెంచఁబడియిప్పుడు మన్మథుఁదత్తడినైతినని కాఁబోలు నన్నుఁ జిక్కుపెట్టుచున్నావు! సరే! మంచిదిలే! (కొంచెమాలోచించి) అమ్మలార! నాకేమిగతిఁ జెప్పెదరు?

శిల- అమ్మా! నీతండ్రి తానుదుర్యోధనుని వియ్యంకుఁడననిపించుకొనఁ జూచినాఁడు గాని నీయవస్థ యెట్లో యించుకయు యోచించినవాఁడుగాఁడు. అట్టిస్వలాభప్రవణుఁడగు తండ్రితండ్రియో? అదియునుఁగాక నీవు త్రికరణశుద్ధిగ నభిమన్యువరించితివి. ఇప్పుడు వేఱొండుపురుషునిగూడితి వేని దోషము వాటిల్లును. పతివ్రతలయినయుత్తమ నాయకలు తాము వలచినవానికి కాని యెట్టియిక్కట్టులయందైనను వేఱొకని వరించరు. కాఁబట్టి నీవిప్పు డొకపనిఁ జేయుము. జాబునొకదానిని వ్రాసి నీప్రియునకుఁ బంపుము. ఇదివఱకు నీయనురాగము నంతగాఁ జవిచూడనందున నిన్నువిడిచిపోయినాఁడు. నీజాబును జూడఁగనే వచ్చి నీకోర్కెఁ దీర్పఁగలఁడు.

శశి- అవును నిజమే అట్లుచేసిపను అతఁడువచ్చి నరాఁగలఁడు కానినాఁడప్పుడ ప్రాణత్యాగము సేయుదానను.

(జాబువ్రాసి త్వరగతియను చేటికిచ్చియనునయపూర్వముగా)

చ॥ త్వరగతి! నీవుపోయియలపార్థజుఁగాంచి మదీయవార్తలన్
సరణిగఁ దెల్పి వానిమదిఁ జక్కఁగఁద్రిప్పి యొకైననీదుచా
తురిఁ బ్రచురించుమంత్రియముతోఁగల నేర్పుల బుజ్జగించి నా
స్మరజదవాగ్ని నార్పఁగను సత్వరఁ దేఁగదె సన్నుతాంగునిన్॥

(అనిచేతనున్నరత్నాలకంకణమీయఁబోవుచున్నది)

చేటి- అమ్మా! నీచేతికంకణము నీయకుము. నాకు నీయనుగ్రహమే కావలయును.

శశి- (చేటిచేతులుబట్టుకొని) అమ్మా! త్వరగారావలెనుసుమీ!

చేటి- వేయేల? చూచెదవుగా! అన్నటభుజియించి యిచ్చటఁ జేయికడిగికొనునట్లు వచ్చెదను. సరేగద! (నవ్వుచు) నాపేరెవరు? హుఁ! (నిష్క్రమించెను)

శశి- (నిట్టూర్పుతో నాకసమువంకఁజూచి) అబ్బా! ఈపాపఁపుచందమామయు బయలుదేఱినాఁడే! ఔరా! చంద్ర! నిప్పులగురిసెదవే? మంచుకుగిమునగునీకీయౌష్ణ్యమెక్కడిదోయి? ఔను! నీకిదిసహజమేగా?

గీ॥ పాలమున్నీటజన్మించిపావకుండు
నీవునిరువురుసహజులై నెగడితిరిగ
కానసహజానుగుణ్యదుష్కర్మమీక
యెట్లులబ్బకయుండెడుకట్టచంద్ర॥
ఔరా! నీ పేరు మోసికొని బ్రదుకుచున్నన న్నేహింసింపవలెనా?

ద్విపద॥ హాచంద్రితారేంద్రహాదోషసాంద్ర
చూచుచుండఁగనింతచుల్కనబుద్ధి
యెటులఁగల్గెనో తెల్ప నేఁజాలనీకు
కుటిలాత్మనీతోడఁగూడిపుట్టిరిగ
యలపాలమున్నీట నైరావతంబు
తలఁపసుధాఘటధన్వంతరులును
కౌస్తుభరత్నంబుకల్పవృక్షంబు
స్వస్తిస్వరూపిణిసర్వేశురాణి
వారలందఱునునీవలెజీవహాని
కారులై రొకొ చూడుకల్మషహృదయ
నినుఁబామకఱచుటనీకళలన్ని
యునువియచ్చరులుభక్షణసేయుటయును
మొదలుగాఁగల్గినమోసంబులన్ని
యొదవకుండిననునీవొదిగియుండెదవె
హరుబండిచక్రమ్మైయమరినఁగాని
మరణంబునొందకమఱియుంటివెట్లు
గురుభార్యఁబొందినక్రూరుఁడవగుటఁ
జిరజీవివైయిట్లుచెలఁగుచుండితివొ
అక్కటా ''పాపీచిరాయు'' వన్నాట
నిక్కమయ్యెర యామినీచర శ్రేష్ఠ॥

(చేతులుజోడించికన్నులుమూసి)

ద్విపద॥ హాదైవమాయిట్టియాపదనాకుఁ
బాదుకొల్పటనీకుఁబాడిగాదకట

యెప్పుడేపాపంబు నేఁజేసినాను
యిప్పుడీవెతలకు నెఱఁజేసినావు
అక్కటాఁకరహాబ్ధియడుగునముంచి
యిక్కరణిఁగ నేఁచ నేమినాయంబు
నీకింత నాపయినిష్ఠురమున్నఁ
జేకొనియొకసారి చెండాడరాదే॥

(యెలుగెత్తిగద్గదస్వరముతో)

హా లోకరక్షక! నాపైనీకింతకక్షయేల? నీవింతశ్రమపడనేల? నిన్నుసుఖ పెట్టుటకై నేనసిద్ధమయ్యెదను. చూడుము! (అని పైఁటకొంగుచేనుఁజె బెట్టుకొనుచున్నది)

(అంతరిక్షమున)

క॥ చెలియా దుండగముడుగుము
పలుగాకులు మూర్ఖులెన్ని పల్కిన వినకు
త్పలపత్రేక్షణ! శ్రీకృ
ష్ణులదయ నభిమన్యుఁగూడి సుఖియింతు బలే॥

శశి- (చెవియొగ్గి వినియాశ్చర్యహర్షములతో) ఓహోహో! నేనెంత పుణ్యముజేసికొంటినో! ఎండలో నెండి యుండియున్నవానికి మేఘాడంబరధ్వనివోలె నీవాక్యము నామనస్తాపముఁ గొంతే చల్లార్చినది! ఇదెవరువచించిరో! కొంచెము యోచించి ఇదియాకాశవాణిసూక్తిగావచ్చును. ఆకాశమువైపుచూచి ఓయాకాశదేవత నీవాడితప్పనిదానవు తప్పకనన్నును నావల్లభునిఁగూర్తువేని యిప్పుడె యీమా నాలంకారములన్నియు నీకుముడుపుగట్టి నీకీర్తిమాత్రము నానోటఁగట్టి కొనితిరుగదను, (కొంచెము స్తిమితపడి) అబ్బ! ఇప్పటికొకతీరైనదే నామనోవ్యథ! సఖులారా! అమృతతుల్యమగు నీవాక్యము వినఁగా నేసుఖపారవశ్యమున నిద్దురవచ్చుచున్నది. పాపము! మీరునుబోయి నిద్రించుఁడు. నేనును నిద్రించెదను.

సఖులు- అమ్మా! మానిద్దురకేమి? ముఖ్యమైన నీవుసుఖముగ మాకుదక్కితివి. ఇఁక మాకును సుఖనిద్రగలుగును సెలవిమ్ము.

అందరు- (నిష్క్రమించిరి.)

ఇతి. తృతీయాంకము.

శ్రీ

బలజా సౌభద్రీయము.

చతుర్థాంకము.

ఘటోత్కచాశ్రమము.

(నిలిచియున్న పింగళుఁడును మూర్ఛపడియున్న కరిబలుఁడును ప్రవేశించుచున్నారు)

పింగ- ఓహో! కరిబలుఁడు మూర్ఛపడియున్నాఁడు. (సమీపించి) ఓరి కరిబలుఁడ కరిబలుఁడ! (అని చేతితో బుజముపైఁ జఱచుచున్నాఁడు.

కరి- (కన్నులువిప్పిచూచి) నాయనా! పింగళుఁడవు కాఁబోలును ఈదినమున నాకరిబ్బలమంతయూ గంగపాలైనది.

పింగ- ప్రాణసఖ! ఏమియిట్లుగాఁ జెప్పుచుంటివి?

కరి- చెప్పెదనుగాని ముందునాదేహమున నాటుకొనియున్న యీబాణములను బెఱికివేయుము.

పింగ- (అతికష్టముతో నలుగులనుతీసి) మిత్రుఁడా మెల్లగాఁజెప్పుము.

కరి- (నిట్టూర్పువిడుచుచు) ఏమిచెప్పుదునోయి! ఈదినమునఁ జంద్రబింబమును దొంగిలి ముఖము గనుచుకొనిన యొకసుందరియు మన్మథుని యపరావతారమను నొకపుత్రుఁడును మనవనముఁ బ్రవేశించిరి.

పింగ- నరులకీ యరణ్యమగమ్యమే! ఎట్లువచ్చిరి?

కరి- పింగళా! మొదటినుండియు నీగుణము లేనిపోనిప్రశ్నలువేయుట కాటపట్టే నేనో? ప్రస్తుతము కొనయూపిరితోనున్నాను. నేఁజెప్పెదుమాటలు నోరెత్తకని ని [illegible]వా వినుము లేనిచో నన్నేలపీడించెదవు నాయనా?

పింగ- అవును ప్రస్తుతమునీవు బొత్తిగ వీలుదప్పియున్నావు ప్రశ్నలు వేయనులే! చెప్పు పాపము! !

కరి- అచిన్న వాఁడు నిర్భయుఁడై మనవనమంతయుఁ దిరుగుచు మార్గావరోధములగు వృక్షములను నఱకుచునుండుటఁజూచి యానరులనిరువురబట్టుకరండని మనప్రభు వగు ఘటోత్కచుఁడు నాకాజ్ఞనీఁగా నరమాంసములభించెనను ప్రీతిమనమున ము ప్పిరిగొనినట్టహాసము జేయుచు బిఱబిఱఁజనుదెంచువఱకెచ్చటనుండియో యొకబా ణవర్షముగుబగుబవచ్చినది. నేనంతఁబడి లేవఁజాలక యిచ్చట గూలఁబడినీ వు లేపగానూపిరిఁ దెచ్చుకొన్నాను. తరువాత నేమిజరగినదో నాకుఁదెలియదు!

పింగ- ఓరీ! గట్టిగానఱవకుము ఆరాచపిల్లవాఁడిప్పుడు మనసెత్తిపై దైవమయినాఁడు.

కరి- (చివాలునలేచి) అదెట్లుబాబూ!

పింగ- నీవపజితుఁడవైనతరువాత స్వయముగా ఘటోత్కచుఁడే వచ్చినాఁడు అప్పుడు వారిరువురకును ఘోరయుద్ధమయినది. అన్యోన్యమపజితులుగాక బ్రహ్మాస్త్రప్ర యోగములకై ప్రయత్నించుచుండ భగవంతుడగు వేదవ్యాసుండు ప్రత్యక్షమై వారిరువురకుఁగల బంధుత్వములు దెల్పిసంధి జేసినాఁడు.

కరి- ఔర ! విపరీతము ఆబంధుత్వము చెప్పవేమోయి ?

పింగ- మనరాజుగారి కామె పినతల్లియఁట- అకుఱ్ఱఁడామె సుతుఁడఁట. వారి పేళ్ళు సుభద్రయు నభిమన్యుఁడు నఁట-

కరి- (ఒకానొకవీక్షణమైన వింతతీరునభిన యించుచు) కాఁబట్టియే బాబూ, నన్ను జెత్తకొఁగఁగొట్టి-

పింగ- (చూపునిగుడించి) ఓరి ఇఁక నోరుమూయుము అప్పుడుకాదిప్పుడు కొఁగును మ నచెత్త మనరాజును సుభద్రయు నభిమన్యుఁడు నిక్కేవచ్చుచున్నారు- లే, పో దము- (నిష్క్రమించిరి) ఇదివిష్కంభము-

(యథానిర్దిష్టముగా సుభద్రాభిమన్యుఘటోత్కచులు ప్రవేశించుచున్నారు-)

ఘటో- వత్స ! నిన్నెంత తూలఁగొట్టితిని నేను గడుఁబాపినైతినిగద-

క॥ తమ్ముఁడ ! మృదువగునీదే
హమ్మునునిశితాస్త్రపంక్తి నలయించికదున్
సొమ్మసిలఁజేసినట్టిక
రమ్ములురిందలకు నాకరమ్ములుగావే ॥

క॥ అడవులనిటు సిరులకుఁగడు.
నెడమైపడిపోవు చుండ నింకయు నేమం
బడిగిమిము నాదరింపక
వడిఁగొట్టెదు నన్నుఁబోలు వాఁడుంగలఁడే।

అభి- అన్నయ్యా ! నేనుమాత్రమేమి చేసితిని నీవు పెద్దవుగనుక నెఱుఁగకనైనను నన్ను శిక్షించవచ్చును నే నెఱుఁగకనైనఁ గలనైనఁ బెద్దలఁ దిరస్కరించఁగూడదుగదా ! అట్టియెడ మీపట్లనైన నాయవిధేయతను ముమ్మాటికి మన్నింపవలెను- (అని పాదములపైఁబడుచున్నాఁడు-

ఘటో- (అభిమన్యుని లేవఁదీసి శిరము ముద్దాడి) వత్స ! కమలాకరము మరకరందముగాక మఱేమిజిలుకును ? (సుభద్ర వైపుతిరిగి) అమ్మా ! బుద్ధిలేమి మిమ్ములశ్రమపెట్టితిని రక్షించుము- (అని పాదములపైఁబడుచున్నాఁడు)

సుభ- పుత్ర ! దుర్వారమగు దైవము చేయించెడు పనులు జేయుచుందుము- నీతప్పేమున్నది- దీనిని మఱచిపోదములెమ్ము-

ఘటో- (లేచి) అయ్యో ! ఎట్లు మఱవఁగలను?

ఉ॥ తల్లిరో ! యిట్టివార్తనువిరుల్ వినవారినిఁ జూడనెట్టులన్
జెల్లును నేఁడు నేనిటులఁ జేసితినం చెటు దెల్పఁగల్గుదున్
దల్లడమొందిమీరిటుల నావనభూమికి రాఁగరండటం
చల్లననేద దేచిన్ తగినట్టిసపర్యలొనర్చనైతిఁ గా ॥

సుభ- నాయనా ! గతజల సేతుబంధనమునఁ గార్యమేమి ?

ఘటో- అమ్మా ! నాసౌధమునకుఁబోదమురండు
(అందఱును) నడుచుచున్నారు.

ఘటో- (ముందుకుఁజూచి) ఇదేనా సౌధము నాతల్లి హిడింబియు నాకై వేచియున్నది- లోపలఁబ్రవేశించుఁడు-
[అందఱును ప్రవేశించిరి)

(అప్పుడు హిడింబి సింహాసనస్థితయై యుండ సుభద్రాభిమన్యులతో ఘటోత్కచుడు ప్రవేశించుచున్నాడు.)

హిడింబి- నాయనా ! వీరెవరు ?

ఘటో- అమ్మా వీరు నీమఱందియగు నర్జునుని దార పుత్రులు

హిడింబి- (తొందరతో) ఏమీ నాచెల్లెలా ? సుభద్రను కౌఁగలించుకొని యభిమన్యుని శిరముముద్దాడి ఇవిగో యీయాసనములఁ గూర్చుండుఁడు-
అందఱును కూరుచున్నారు-)

ఘటో-(సుభద్రతో) తల్లీ !

గీ॥ ఫాలనేత్రుని గెల్చిన పార్థునకును
దారవయ్యును లోకైకవీరుఁడనగు
నాకుఁ బినతల్లివయ్యుఁ గాననము వెంట
నక్కటా నీవు రానేల నమ్మ నేఁడు ॥

సుభద్ర-(తలవంచుకొన్నది)

అభి- (అతికష్టముతో) అన్నా !

మానిని॥ ధర్మసుతాదులు దైవవశంబునఁ దారడవిన్ వసియింపఁగదా
నర్మిలితో బలరాముఁడు నన్ను మదంబునఁ దోడ్కొని పోవనటన్
ధర్మము మీఱక ద్వారక మాతుల ధామము నందున నుండఁగఁ బ్రా
క్కర్మవశంబునఁ గాసిలి యిట్టులఁ గాఱడవింబడి రాగలిగెన్ ॥

ఘటో- (కోపముతో లేచి) మీకుఁ బ్రతికూలఫలదమగు నట్టి కారణమేమి?

సుభ- నాయనా! ఏమిచెప్పుదును (సబాష్పగద్గదికముగా)

సీ॥ బలుఁడాత్మపుత్రినిఁ దొలుత నా పుత్రునకిచ్చెదనని వచియించి యిప్డు
కఠినతవహియించి కౌరవపుత్రునకిచ్చెదనంచు వాక్రుచ్చినాఁడు॥

ఘటో- (కనుబొమలుముడివేయుచున్నాఁడు)

సుభ- పోయెంబో గాంధారిపుత్రునే పల్మాఱులింతలంతలుగ వర్ణించినాఁడు.

ఘటో- (పండ్లుపంటపటగీచుచున్నాఁడు)

సుభ-సీ॥ అక్కటా! మహనీయులగు నీదుతండ్రులఁ బేరుపేరులఁ దిట్టిప్రేలినాఁడు.

ఘటో-(దేహమునుండి పొగలూదుచున్నాఁడు.

సుభ- గీ॥ ఏమిచెప్పుదుఁ బుత్రకా! యిట్టిమాట (కన్నీళ్ళనొత్తుకొనుచు) కూఁడుగుడ్డలే
లేవా యెఁ గోడలేల? కడుపుఁగూటికినాయిలు గాచియుండి యిట్లు ప్రేలినవ్వా
లికీడ్తునని యె॥

ఘటో- (పట్టరానికోపముతో నొక్కిపెట్టుకొనుచు)

మ॥ అవురా! మేలు! శబాసయారె! బలుఁడాహా! యెంతవాఁడయ్యె నా ।
హావధుర్ధర్షధనుఃప్రకర్షణకషణాహంకారఘోరస్ఫుర ।
న్నవనానావిధచిత్రశస్త్రరచనానైపుణ్యమాయారణ ।
వ్యవహారజ్ఞుఁడనన్నునైన మదిలోభావింపకిట్లాడెఁగా!॥

క॥ ఐనంగానిమ్మీయప ।
మానముమానంబెమనకుమానముదుఃఖం ।
బానయహీనుని నిమిషము
లోనవమానించివత్తులోకులు మెచ్చన్॥

(అభిమన్యునిఁజూచి)

తమ్ముఁడా! నీపరాక్రమేమో యత్యధికమనియింతదనుకసంతసించుచుంటినే వ్రేలు గఱచికొని నీరసభావముతో) లోకైకవీరుఁడనగు నన్నేడీల్చతిచిన నీయస్త్రజాలము నీ ప్రతిశత్రులపై బనకుండుటకు గారణమేమి అయ్యో యెంతచిన్నతనపుఁ బనిచేసితివోయి బలరాముఁడు ల్లనీయకున్న బోనిమ్ము అతనికేపిల్లలుగలరు మఱియునిమ్ము మహాత్ములగు పాండవులు నట్లుకాఱులు వ్రేలుచుండ నెట్లుసహించితగుదువని యిట్లుపచ్చితివోయి? (తలపకించి) కానిమ్ము తొందరేమి (సుభద్రతో) అమ్మా! ఇంకను పెండ్లికాలేదుగద?

సుభ- లేదులేదు రేపేసుముహూర్తము-

ఘటో- ఆఁ అట్లయిన నాచేయుప్రతినవినుఁడు-

చ॥ నిజముగవాయుపుత్రునికి నేనతనూజుఁడనైతినేని? నా
ప్రజవభుజంగయుగ్మసమ బాహుపరిచ్యుతఘోరనారస
వ్రజమునసీరపాణిఁగలబంధులనందఱఁ జిత్రభంగులం
గజబిజిజేసియల్లగజగామిని నాసుముహూర్తవేళక
కృజముగఁదెచ్చి తమ్మునికిఁ గ్రక్కునపెండ్లియొనర్తుచూడుమీ ॥

హరి హర హిరణ్యగర్భుల నైన ననలీలఁ బోదివి చెలంగు సోమహిత మాయోపాయంమిల శశిరేఖనిప్పుడతెచ్చువాఁడను (కొంచెమాలోచించి) అమ్మా! ఇంతకును పిల్లదానికోరిక యెట్లున్నదో? ఒకవేళ నాపై మనయభిమన్యునివరించక కౌరవపుత్రునేవరించియున్నచో నా చిన్నదిమనకువలదు- కాఁబట్టి ముఖ్యముగఁ బెండ్లికూఁతు కోరికతెలియవలయును-

(తెరలో)

గీ॥ పెండ్లిపాఁతు నికోరిక లొండ్లుతేవు
తనరనభిమన్యునంగా చిత్తమును జేసి
సఖులతోఁగూడి యెంతొ విచారమునను
విరహవేదనఁబొందుచు వేఁదమందె॥

అందఱును (చెవియొగ్గి వినుచున్నారు-)

సుభ- వారెవ్వరైయుందురు కుమారా

అభి- అమ్మా ! ద్వారకాపురములోని త్వరగతియను చేటియొక్క కంఠధ్వనివలెనున్నది-

త్వరగతి- (నిట్టూర్పు నిగుడించుచుఁ బ్రవేశించి) అబ్బ ! బయలుదేరినది మొదలెన్నఁడు వినియెఱుఁగనియీగాటంపుటెండఁ దిరిగితిరిగి వేసారిపరిసంగతివారిని వారినిఁ బ్రశ్నించుచుఁ దుదకు పేరిని గనుఁగొనునప్పటికి నాతాతలు దిగివచ్చినారుగదా ! కాళ్లమ్మ ! ఎట్టకేలకు సాధించితిని-

సుభ- చేటీ ! ఇట్లిట్లనుచు అడుగుచుండి ... లేవుగద ? నిన్నుఁ జూడఁగనే నా నేత్రములు చల్లబడినవే యోసీ ! ఆహా ! చూచితివా స్వదేశాభిమానమెట్టిదో ?

త్వర- విశేషములు మఱియున్నవి? మీరు వచ్చినప్పటినుండియు శశిరేఖ మీకై జంగబెట్టుకొని దుఃఖించుచున్నది.

ఘటో- ఇఁక నేమి? నిమిషములోఁ బోయి, పాపము! ఆపిల్ల దానిదుఃఖమును దీర్చెదను (నిష్క్రమించెను)

అభి- (హింసించితరో) అక్కా! మార్గాయాసవశంబున నొవ్వలునొచ్చుచున్నవి. ఒకింత శయనించి:——

హిడిం- అయ్యో ? చెల్లెలా నీ పెన్నిధియగు నకింద పెట్టియెఱుగవు నీకిక్కడ నెందరో పరిచారికలుగలరు. శయనింతువుగాని రమ్ము (అనియిద్దరును లోపలకు బోవుచున్నారు)

త్వరగతి- హా! కష్టముతో నిదియే నాకనుకుంవిసమయము సౌభద్ర! చిన్నిపాయమునుండియు నీ ఱుజోడుగ నాడికొనియా మెమనసంతయు నపహరించియా మెనుదరిలేని వియోగసాగరమున మాంచియిట్లు రాఁజెల్లునా? చాలుఁ జాలు ! ఆపెనీయందలి మెక్కువచే నిక్కటమగు తాపమున మిక్కిలిగాఁ జిక్కుపడుచున్నది. ఇదిగో నీప్రియురాలు నీ

రేఖ ప్రవేశించి.

(అనియిచ్చుచున్నది)

అభి- (అందిపుచ్చుకొనిసభావ్యగద్గదికముగాఁజదువుచున్నాఁడు)

ద్విపద॥ శ్రీకరగుణజాలసిందూరఫాల
కాకపక్షవిలోలకాంతకపోల
రాజమాన్యరాజరాజాతిపూజ్య
రాజరాజనుపూజ్యరాజసన్మాన్య
తేజోవినిద్రసుదేహసౌభద్ర
ప్రాణనాయకనీకుఁబ్రణతియొనర్చి
మానినిశ్శశిరేఖమఱియిట్లువ్రాయుఁ
జిఱుతపాయమునుండిచేసినచెలిమి
తఱగనేనాపయిదయయింతలేక
అయ్యయోయొకకంచమందునఁగుడిచి
శయ్యపైనొక్కటశయనించలేదె
చెల్లబో! పురుషులచిత్తంబుకన్న
నల్లజాతికిసైననర్మిలిగలదు
అక్కటా! విరహాబ్ధియదుగులముంచి
యిక్కరణినిబోవనేమినాయంబు
నాతండ్రికూరిరుఁడైననిన్నియనన్నఁ
బ్రీతియొచ్చటికేగఁబ్రియసఖిఁయందుఁ
జిన్ననాటనెనాదుచిత్తంబుకొల్లఁ
గొన్నాఁడవిప్పుడుక్రొత్తేమివచ్చె
నీకంటెనన్యునినిఖిలేశునైనఁ
జేకొననొల్లనుసిద్ధంబువినుము
వైళంబనీముఖపద్మంబుఁజూప
నాకిస్యమయ్యెనేనచ్యుతుతోడు
శశిరేఖపేరిఁటశశిరేఖగాని
శశిరేఖయుండదుజగతిలోపలను

చక్కనవన్నియుఁ ద్వారగతినీకుఁ
జక్కఁగా వినుపింతు సవిశేషముగను॥

ఇట్లు నీసఖురాలు శశిరేఖ.

(నిట్టూర్పు విడుచుచు) ఆహా! శిరీషపుష్పాధిక సౌకుమార్యము గలయామిటారి నాకొఱకెంత పరితపించుచున్నదో గదా! నేనెంత కఠినచిత్తుండనైతిని!

గీ॥ ఎపుడు కనులారఁ జూతు నా యిందువదన
నెపుడు భాషింతుఁ గౌఁగిట నెపుడు సేర్తు
నెపుడు ప్రేమను శశిరేఖ యిచ్చదీర్తు
నౌర! యింకెప్పుడన్నియు నవలఁ బోయె॥

క॥ రుచిరాకృతి నవశశిరే
ఖ చకితమృగశాబనయన; గజయాన; వినీ
లచికురశోభిత నా నే
త్రచకోరములకనువిందు తా నెన్నఁడగున్॥

(సవిమర్శముగా నుత్తరము పరిశీలించి)

చేటీ! ఇందక్కడక్కడ నల్లనల్లని బొట్లు కన్పట్టెడు నివియాలేమ యంజనవికీర్ణములైన యశ్రుబిందువులు గాఁబోలు నేమి? ఇచ్చట నా బాష్పబిందువులను మాత్రము జతగూర్పఁ గలను (కన్నీళ్లు విడుచుచు)

క॥ సుందరమగు నా మేడను
ముందర శశిరేఖ నిల్పి మోదమున నదర
స్పందమ్మున నను జెక్కుల
బొందుగ ముద్దాడునట్టి భోగము గలదో॥

(తలపంకించి) కానిమ్ము! అన్నియు దైవాధీనములే.

(తెరలో)

త్రిలోకైకవీరుఁడగు నాకీస్వల్పకార్యమెంత లెక్క?
క్షణములోఁ బోయి బ్రహ్మకైనఁ దెలియకుండ నా మాయచే శశిరేఖం దెచ్చితి

సుభద్ర, హిడింబి (అప్పుడు ప్రవేశించి) ఔర! ఘటోత్కచుఁ డప్పుడ వచ్చినాఁడు!

ఘటోత్కచుఁడు — మంచముపై నిద్రించుచున్న శశిరేఖతోఁ బ్రవేశించి.

ఉ॥ అమ్మరో చూడుము మాశుగతి నంబరవీథిఁ బోయి ద్వారకన్

సమ్మదమొప్పఁ జేరియలసాధ్వీకనామనుజంద్రరేఖనా
తమ్మునికిన్ సరూపగతిఁ దాల్చినకోమలిఁ దెచ్చితింకనీ
కొమ్మను వేగఁ జూడుమిదికోడలొ కాకమఱింక నెవ్వరో॥

సుభ- (పరుగుపరుగునఁబోయి మంచముపై నిద్రించుచున్న శశిరేఖ మేలిముసుంగు గొంతవాయఁ జేసి చూచి చిటికవైచి) ఓ! ఈపెయే నా కోడలు. ఈపె నా కోడలే.

ఘటో- ""శుభస్యశీఘ్రము"" మ్మనునటులనీ ముహూర్తముననే పెండ్లిగానిచ్చెద మఱియు శుభరేఖవ్రాసియింద్రాది దేవతలను గూడ రావించెదఁ జూడుఁడు (లేఖవ్రాసి) సేనకా! ధనుర్బాణములను దెమ్ము. దీని వాయువ్యాస్త్రముచే దేవలోకమునకుఁ బుత్తెంచెద.

సేన- చిత్తము. (ధనుర్బాణములను దెచ్చి యిచ్చుచున్నాఁడు)

ఘటో- (ధనుస్సున బాణము సంధించి ధ్యానమునునటించుచు)

గీ॥ అస్త్రరాజము! నీ వేగియాశుగతిని
సకలసురగణములను వాచస్పతియును
రంభ మొదలగునప్సరోరాజితోడ
గాఁగఁదోడ్తెమ్ము నుతపలిఘునతఁ జూపి॥

(ఫెళ్ళున ధనుష్టంకారము జేసి యస్త్రమును లేఖతో విడుచుచున్నాఁడు)

శశి- (ఉలికిపడిలేచి తనలో) బాపురే! ఎక్కడిదీధ్వని? (కలియఁజూచి) ఆశ్చర్య మాశ్చర్యము!

గీ॥ సకలరత్నఖచితదివ్యసౌధమేడ
మఱియునీఘోరకాంతారమధ్యమేడ
నక్కటా! ప్రియుఁబోనాడి యుడెలుచుండ
క్షితిని తూఱిము బోలెయీకష్టమేడ?॥

ఏమియీవింత? (మరలఁజూచి) ఇదేమి? నాప్రాణనాథుఁడు మొదలగువారు నిచ్చట గాన్పించుచున్నారే! నేనుబంపిన త్వరగతియును నిచ్చట నేయున్నది. ఏ చింతతోఁబండికొనిన నట్టికలవచ్చునంద్రు. కనుక నేనన్ను నాసఖి "నీవు నిద్రించితివేని నీ నాథుని గలలోఁజూడగల" వన్నది. కాఁబట్టియిది మొద్దుమేనికలగానచ్చును. (కొంతతడవాలోచించి) అయ్యో! ఇదికలగాదు. నేను బ్రత్యక్షజ్ఞానముతోను

న్నాను. ఇదినిశ్చయమే. అఘటనఘటనా సమర్థుఁడగు భగవంతునివిలాస మి ట్లున్నదిగాఁబోలు! ఔరా! నేనెంతయదృష్టవంతురాలనో! సరే! కానిమ్ము. ఆ కాశవాణియుసంధ్యవచస్కరాలుగదా! రక్షకుఁడగు పక్షివాహనుఁడు నాప క్షమునసుండనొక కుక్షింభరుఁడునన్న పేక్షించఁగలఁడా? (అనియత్యంతహర్ష ముతోకన్నులకొకవింతసొగసునీయదిగ్గునమంచమునుండి యులుకుచున్నది)

భ- (శశిరేఖచేయిపట్టుకొని) బాలా! భయపడబోకుము కుముదముచంద్రునితోగలసి నది (లోనికిఁదీసికొనిపోవుచున్నది.)

ద్వార- రాజా! దేవేంద్రుఁడు నారదునితోడను సకల సురగణములతోడను వచ్చి గుమ్మ ముకడనున్నాఁడు.

టో- శీఘ్రముగాఁ దోడితెమ్ము.

ద్వార- (నిష్క్రమించి సురల వారితోఁ బ్రవేశించుచున్నాఁడు.)

టో- (దిగ్గనలేచి) దేవరాజ! నమస్కారము దేవగురూ! నమస్కారము ఓసర్వలోక వంద్య! నారద! నమస్కారము.

ఘ-(అందఱకునట్లనే నమస్కరించుచున్నాఁడు.)

అందఱును- వత్సలార! శుభమగుఁగాక!

టో- అయ్యలార! మీరికనకాసనములఁ గూరుచుండుఁడు.

అందఱును- (యథాస్థానములఁ గూరుచున్నారు.)

టో- (అభిమన్యునిఁజూపుచు) దేవేశ! ఇతఁడు సవ్యసాచిపుత్రుఁడయిన నామనుమఁడు ఇతనికి బలరామపుత్రికయగు శశిరేఖను బరిణయము సేయుచున్నాఁడను. కార్యభా రముచే నేను స్వయముగావచ్చి దేవరవారి నాహ్వానము సేయలేనయితిని మన్నిం చవలయును మఱియు నిప్పుడ ముహూర్తమాలోచించి కావలయును కావునఁ పెద్దలు ముహూర్తనిశ్చయము సేయుఁడు ఇంతశీఘ్రముగఁజేయుటకుఁ గారణమే మనఁగా బలరాముఁడీతనికిఁ బిల్లనీయకదుర్యో-

ఇం- హైడింబ! తద్వృత్తాంతము నాకువిదితమైనది నీవువిస్తరించి చెప్పనక్కఱలేదు. బలరాముఁడును గౌరవులునుగూడ బహుగర్వితులై యున్నవారు నీవుయోచించి న యూహానాకుఁ దెలిసినది మంచిపనిఁజేసితివి.

(బృహస్పతి) అయ్యా! ఱేపు జాముపొద్దెక్కినతరువాత ముహూర్తము చక్క-

గానున్నది.

ఘటో- సరే! మీరీ పెండ్లియారంభములను జేయుచుండుఁడు కౌరవ యాదవులు గడుఁ బ్రమత్తులై యున్నారు వారినించుక పరిభవించివచ్చెదను.

దేవేం- సందేహ మేమి?

గీ॥ మామకాదులనందఱమాన్యతేములఁ ।
బరిభవముచేసి మిక్కిలి ప్రబలియున్న ।
తుచ్ఛులను గౌరవాదులనిచ్ఛమీఱ ।
నీశరమ్ములఁ బొలియించు నేఁడువత్స ॥
సర్వథా విజయీభవ! నీవు వైళంబపోయిరమ్ము.

ఘటో- (తెరవంకఁ జూచి) కరిబలా!

కరిబలుఁడు- (ప్రవేశించి) రాజా! ఏమితమయాజ్ఞ?

ఘటో- మనమిప్పుడు ద్వారకాపట్టణమునకుఁబోయి కౌరవయాదవుల నేడ్పించిరావలెను. కావున చతురమాయోపాయవంతులయిన రాక్షసుల నాయత్తము సేయుము మఱియు వారిని జిత్రవిధులం బరిభవించు టెట్లో యోచించుము.

కరి- మహాప్రసాదము క్షణము యోచించి) ఇదిగో యీయూహతోఁచినది (చెవిలో) ఇట్టిట్లు (అని చెప్పుచున్నాఁడు)

ఘటో- (పకపకనవ్వి) ఓరిపిడుగా! గట్టియుక్తి పన్నితివిరా! శబాసు! సరే! అప్పుడునేను కొవ్వుననఱచెదను అదియదనుగానా తుచ్ఛులదిగంబరులఁ జేసి నన్నుఁగలియుడు ఇఁక నీవుబోయి నీప్రయోగమును నడుపుము నేనును బయలుదేఱుచున్నాను.

కరి- చిత్తము స్వామీ! నిష్క్రమించెను.

దేవేం- మ॥ భీమకుమార! నీవలగభీరపరాక్రములై హలాంకుపు ।
శ్రీమణిఁ గోరివచ్చు కురుధీరులయాదవకోటి నేఁచనీ ।
తామసమంతఁ జూపుదొకో! తత్పురవాసుఁడు నీలనీరద ।
శ్యామలకోమలాంగుఁడల శౌరి జుమీ! చనఁబోకుమద్దెసన్ ॥

ఘటో- అయ్యో! ఆలోకారాధ్యనే నెఱుంగనే? అమ్మా! నే నేగుచున్నాను.

సుభ- (లోపలనుండి రభసముగావచ్చి) నాయనా!

గీ। ఆగ్రహంబునఁ గౌరవయాదవులకు ।

నాయురంతముమాత్రము సేయకయ్య ।
కౌరవులఁజంపుప్రతినలుగలవునీదు ।
తండ్రులకుయాదవులును బాంధవులునాకు॥

ఘటో- తల్లీ? అలాగున నేచేసివచ్చెదను.

అభి- క॥ అన్నా నీకిదితగునా
నన్నిటవిడనాడిపోవనర్హలితోనీ
వెన్నంటివచ్చివైరుల
నున్నులమొనరింతునన్ను నుంగొనిపొమ్మా॥

గీ॥ తండ్రులరణంబుఁదీర్పఁగఁదటిదొరకెను
శత్రుసంహారమొనరించుసమయమాయె
నిట్టివేళ నెపగతుల నేఁచకన్నఁ
దండ్రికడుపునఁబుట్టిసార్థకమిఁ కేమి?॥

ఘటో- నీపరాక్రమమట్టిదయయినను ఇట్టిస్వల్పకార్యమునకింద జేల? అదిగాక నీవీవిష యములోఁ బ్రత్యక్షముగా మామప్పైఁగ త్తిఁగట్టఁజనదు నేఁబోయివచ్చెదను నీవి చ్చటుండుము. (అందఱితోను) ఆర్యులార! అనుజ్ఞనిండు.

అందఱు- జయజయ.

ఘటో- (నిష్క్రమించెను.)

దేవేం- అయ్యా! ఇఁకమనము వివాహారంభములఁ జేయుచుందుమురండు.

(అందఱునిష్క్రమించిరి.)

ఇది చతుర్థాంకము.

శ్రీ

బలజా సౌభద్రీయము.

పంచమాంకము.

రంగము, ద్వారకాపురములో నొకవీధి.

—:(అప్పుడు కరిబలుండను రాక్షసుండు ప్రవేశించుచున్నాఁడు.):—

కరి– కానిమ్ము ! రాజాజ్ఞాప్రకారము రాక్షసులనందఱను రంగులీను బంగారు సరిగవస్త్రములను జేసి పాతబట్టలిచ్చిరా గ్రొత్తబట్టలిచ్చెదననుమిష పెట్టి కౌరవయాదవస్త్రీపురుషుల వస్త్రములన్నియుఁ జీకిగుడ్డసహిత మపహరించి మాయారాక్షసవస్త్రములంటబెట్టినాను ! సమయమువచ్చినప్పుడు రాక్షసులందఱు వస్త్రరూపములను విడిచి వారినందఱను వస్త్రహీనులఁ జేసి స్వస్వరూపములతో నన్నుం గలియుదురు. నాయేలిక ఘటోత్కచుండును దనయరణ్యము బయలుదేఱి యీనగరమును బ్రవేశించి భగవంతుఁడగు శ్రీకృష్ణుని మందిరమునకుఁ బైనుండియే వందనములుజేసి సిమ్మటనంతఃపురంబున మాయాశశిరేఖయై ప్రవర్తించియున్నాఁడు మఱియు.

గీ॥ నీరజాక్షికిఁ బెండిలి నేఁడుజరగు
గూర్మిబంధులతోడుతఁ గురువిభుండు
ఘాటిమీఱంగఁ జనుదెంచి దైత్యబాధ
లోరువగలేక విముఖుఁడైయుఱికి చనును॥

(నవ్వుచు) ఇదినాకుత్సాహ సమయము. ఇప్పుడు మాయాశశిరేఖ సఖులకు ముచ్చటించు చిత్రసంభాషణమును వినుటకుఁగాను నేనేగెదను. (నిష్క్రమించెను.)

ఇది ప్రవేశకము.

రంగము శశిరేఖాంతఃపురము.

(అప్పుడిరువురు ముత్తైదువులతో మాయాశశిరేఖ ప్రవేశించుచున్నది.)

ప్రథమ- శశిరేఖా ! నీవు మంచి యదృష్టవంతురాలవు సుమీ ! సకలబంధుమిత్రపరిజనయుతుండై రారాజు సనుదెంచినాఁడు. పెండ్లిమంటపమలంకరింపఁబడినది. సకలకౌరవయాదవాధిపతులును సుఖాసీనులయి యున్నారు. నీభర్తలక్ష్మణుండును లెస్సగ నలంకరింపఁబడి యున్నాఁడు ఇఁకనీవు సంతోషముగానుండవలెను. ఆహా ! పెండ్లిపీటపైఁ గూరుచున్న లక్ష్మణునిఁ జూచి నాకన్నులు మిఱుమిట్లుగొన్నవే !

ద్వితీయ- అభిమన్యుఁడభిమన్యుఁడోయని యెదవెందుకే శశిరేఖా ! ఇదివఱకేమో యనిత్రో నినీవన్నట్లెల్లను నీతో ననుకరించితిమిగాని యిప్పుడు నీవెట్టిచూడఁగ నాకేతలతిక్క గానున్నది. తుదకీతని యంగరక్షకునిగైనను దూఁగునటే యభిమన్యుఁడు ? చూడు !

క॥ జిగిమీఱులక్ష్మణునివిధు
నగుమోమును మాఱుఁగేరు నవరూపంబున్
వగగుల్కు వర్తనంబును
మగువా యీపృథ్విలోన మఱియెటఁగలదే ॥

మాయాశశిరే॥- మీ పరమమూర్ఖులు మీరట్లు ప్రేలికొనుచుండుఁడు. నేను హాయిగ నిద్రించెదను (పండుకొనుచున్నది)

ప్రథమ- సకియా ! ఎప్పుడును నిద్రయేనా ? లే ! (చేతితోఁ జఱచుచున్నది.)

మాయాశశిరేఖ- (ఉంకించిలేచి) అబ్బ ! ఏమే యీయసప్పృచ్ఛసంభాషణములు ! (నిట్టూర్పుతో) నన్ను సుఖముగా నిదురఁబోనియ్యరేమే !

వె॥ పెండ్లిపెండ్లియంచుఁ బ్రేలుచుఁగలతురు
కన్నులారనిదురఁ గొన్ననన్నుఁ
బెండ్లియున్న రేపు వీక్షించెదనుగాక
ముండలారవదర కుండలేరే ॥

ప్రథమ- రెండవదానితో (రహస్యముగా). ఓసీ ! ఈశశిరేఖ వరుసచూడఁ గడుంగడుఁ చోద్యముగానున్నది. ఎప్పుడు నతిమృదూక్తులతో సాలాపించు నీపె యీఁడి

నమునఁ బిచ్చియెత్తినదానిఁ బోలి పరుసాలాపము లాడుచున్నదిగదా !

ద్వితీయ- (రహస్యముగా) అభిమన్యువియోగ దుఃఖానుషఙ్గంబున నిట్లు పరిభ్రమించు చున్నది సుమీ !

ప్రథమ- శశిరేఖా ! లక్ష్మణుఁడు మగండు గాఁబోవుచుండఁగ నేట్లుండవలెనో !

మాయాశశిరేఖ- (లేచి చిఱునగవుతో) లక్ష్మణుఁడిక క్షణములో నవలక్షణుఁడే యగునులెండు.

ద్వితీయ- సఖీ ! రారాజింటఁ గాపురము సేయునపుడు నేనువచ్చిన నాకుబంధుమర్యాదలు జేసెదవా ?

మాయాశశిలేఖ- సందేహమేమి ?

క॥ నా పెండ్లియయినపిమ్మట
పాపము లక్ష్మణుఁడు బ్రతుకు భాగ్యమెకన్నన్
లోపమెనీవటురాఁగా
నీపనిమొటలంటఁజేతు నిక్కముసుమ్మా ॥

ప్రథమ- (కోపముతో)

క॥ వాడిగలకౌరవేశ్వరు
కోడలవై యుండలేక కుందెదవకటా
చేడెరో ! యడవులఁదిరుగుచుఁ
గూడైనను లేనిపాధుల గోడుకేఘనుఁడే ॥

(తెరలో)

సుముహూర్తసమయమైనది. త్వరగాఁ బెండ్లికూఁతును రప్పించవలెను

ముత్తైదులువలు- ఇదిగోవచ్చుచున్నాము. (లేచి మాయాశశిరేఖతో నడుచుచున్నారు)

మాయాశశిరేఖ- (నాలుగడుగులునడచి యొకముత్తైదువ మీఁదఁబడినది)

ప్రథమ- (నేలఁబడియున్నగాఁచి) తనలో ఎప్పుడు నేడుమల్లెపూవులెత్తుతూఁగు శశిరేఖ యీదినమున నింతభారముగానున్నదేమో? (లేచి కుంటుచునడుచుచున్నది.)

ద్వితీయ-(ముందుచూచి) ఇదిగో పెండ్లిమండపము. ఇది సకలబంధువర్గముతో నిండి యుండుటచే మనము శిరికగుపడకయే దీని ప్రక్కగదిలోకిఁ బోవలెను.

అందఱును-(లోపలఁబ్రవేశించిరి.)

రంగము-పెండ్లిమండపము.

(అందరును యథాస్థానములఁ గూరుచుండియున్నారు. లక్ష్మణుఁడు పెండ్లిపీఁట పైఁ గూరుచుండియున్నాఁడు.)

బలరాముఁడు- (అటునిటుఁ జూచి) సుముహూర్తసమయమాసన్నమగుచున్నను- మనరామభట్లుగారును- సదాశివుఁడుగారును రాలేదు.

రామభట్లు,సదాశివుఁడు- చేత బరిహాస్సు మొదలగు పరికరములతోఁ బ్రవేశించుచున్నారు

బల- పురోహితులారా! సమయమైనది. త్వరగా వివాహారంభములను జేయుఁడు.

పురో- ఇదిగో క్షణములో నే (నడుములుబిగియించి లక్ష్మణునొద్దఁ గూరుచుండి లక్ష్మణా! ఆచమనము చేయుము.

లక్ష్మ- (అట్లుచేయుచున్నాఁడు)

రామ- (కొంతవివాహకాండజరిపి) ఓరిసదాశివుఁడ!

సదా- ఏమయ్యా!

రామ- ఓరిమూర్ఖుఁడ! ఏమో తెలియదా? త్వరగాఁ బెండ్లికూఁతును దోడ్కొనిరమ్ము.

సదా- ఓ, (అని వెడలుచున్నాఁడు)

బల- (విదూషకునితో) వయస్య! ఇదియే నాకుత్సాహసమయముసుమీ!

గీ॥ సకలబంధులువచ్చిరి సభకుసంతో
సమునఁబొందితివియ్యంబుసాటిమీఱ
నల్లుఁడారూపజిత్సుభల్లుఁడరయ
నిదియసాఫల్యముగుదినవిభవమున ॥

దుర్యోధనుఁడు- రాధేయ! అదిగో కృష్ణుఁడును సాత్యకియు వెల్లనగుమోముతో మనదెసనే చూచుచున్నారు. ఇతని మర్మము నాకుఁదెలిసినది. తాఁబక్షము వహించిన పాండవులకుఁ గార్యముగాదింక వారిని విడిచి మనలోఁ గలియు నుద్దేశముతోనున్నాఁడు. నేఁబిలిచిన నిప్పుడెగిరిగంతువైచును సుమీ?

కర్ణుఁడు-సందేహమేమి? తుచ్ఛస్నేహమ్ములిట్టివే, కోఁతికాఁపురములవంటివి. వీరుమాత్రము పిలువవలదు. చూచినట్లుపేక్షించుటయేపరిభవము

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయము
సుల్తాన్ బజార్, హైదరాబాద్. 1.

దుర్యో- ఎందుకు పిలిచెదను?

కర్ణు- బలరాముఁడిప్పుడు విశేషించి మనవాఁడైనాఁడు. ఇఁక నీచిలుకనాయనను మూఁడుగడియలలో నవ్వులకీడ్చింతము.

సాత్యకి-(రహస్యముగా) అన్నా! వాసుదేవ! అదిగోచూడుఁడు. తులువలగు కర్ణదుర్యోధనులేమేమో మనలగుఱించి పేలుకొనుచున్నారు. ఈతుచ్ఛుల యల్పుఁపుసిఱి గుసగుసలువిని నేను సహించలేనుగద! (కోపావేశముతో లేచి కత్తిదూసి)

పంచచామరము॥ పొరింబొరిందురాత్మసూతపుత్రునిన్ సుయోధనుం
గరేల్కఱేల్లనంగ నాదుఖడ్గధారఁజెండియున్
బరేతరాట్పురంబుచేర్చి ఫాలనేత్రభూతకుం
గురూత్సుకుండనై రణంబుఁగొంతఁ జిచ్చి వేసెదన్ ॥

(వప్పించి వారిపైకిఁ పోఁబోవుచున్నాఁడు.)

కృష్ణు- (చేయిపట్టుకొని రహస్యముగా) వత్స! నీకోపముజూపనిదిసమయముగాదు. అదిగాకనీకుత్రమలేకయే

క॥ వెసనింకగడియలోనీ
గుసగుసలునుగిసగిసలునుగోల్పడిగోచుల్
విసరించివీరలేయే
దెసలకుఁబారెదరొచూడు తేఁకువసెడగన్॥

సాత్య- (శాంతించియూరకున్నవాఁడు)

రామభొట్లు- (ఒకవస్త్రిమును లక్ష్మణునికడ్డుగాఁబట్టుచున్నాఁడు)

(తెరలో)

క॥ అప్పు! యీపెండ్లికూఁతురుకొమ్మ గాదు
పట్టలేనంతేబరువాయెఁదట్టులోన

రామ- (ప్రక్కకుఁజూచి) జోస్సె! ఓరిజ్యోస్సి!

జ్యోస్సి- (ప్రవేశించి) ఏమి నాయనా?

రామ- సదాశివునకుఁగొంచెముసాయము వెళ్ళు.

జ్యోస్సి- ఇదిగో! యిప్పుడ వెళ్ళితెచ్చెదను. సదాశివుఁడు మోపకఖాసనకేనుచుఁడు (నిష్క్రమించెను.)

(తెరలో)

గీ॥ ఇద్దఱకులాంగకం డెనీయింటియే మొ

కాని! చిత్రముదోఁ పెడుఁగొల్కి పోల్కి॥

కానిమ్ము- చూతము. ఊఁ వీటితాతలు

జ్యోస్నీసదాశివులు- (మాయాశశిరేఖను దట్టలోనుంచికొని చేతులఁతోఁబట్టుకొని ప్రవేశించుచున్నారు)

జ్యోస్నీ- లెక్కా ? ఇందుకేలత్యుపెట్టెదనా ? నాబలమునకు ! చూడుము మొక ! (అధోఃకక్ష్యయందుఁ బఱ్టిక్కిలించి) అబ్బల్లో వెండియు బరువెక్కువగుచున్నదే ! క్రిందఁబడవైచెద నానకనాబలాఢ్యత్వము చూతము (గట్టిగాఁబట్టుకొని) ఆఁ ! కొంతబరువు తగ్గినది. సదాశివుఁడ ! భయములేద. తొందరపడకుము. మెల్లగా మెల్లగా.

ఉభయులు- (తట్టదింపినారు)

రామ- (మాయాశశిరేఖను బెండ్లిపీఁట పైఁగూరుచుండబెట్టి) అమ్మా! ఆచమనము సేయుము.

మాయాశశి- (అట్లుచేయుచున్నది)

రామ- (అక్కడఁ గొన్నివివాహకృత్యములఁ దీర్చుచున్నాఁడు)

మాయాశశి- (తెరచాటునుండి పెండ్లికొడుకు కాలిప్రేలుఁ ద్రొక్కుచున్నది)

లక్ష్మ- (ఉలికిపడి పండ్లికిలించి తనలో)

గీ॥ లోకమందెన్నఁ గాంతలనేకలుండు

రెంతవ్యాసుహీనలయ్యుఁబో ! యిశ్శోకతిన

పాదలే ! చూడనీకాంతపదముసోకి

బ్రతికితినిమాత్రుగర్భంపు బలిమికలిమి॥

అవురా ! ప్రాణములిప్పటికినిఁ గుదుటఁ బడవయ్యెను అయిననోచిఁబోనవలెనుగదా ప్పుడు నేనేదేనిఁ దొందరపడిన నలుగురు నగియెదరు. నాకేమియోగాని యీపిల్ల కా సోకినప్పటినుండియు విలక్షణమయిన భీతి వొడముచున్నది. పెండ్లియన్న యుత్సా ముపోయినది 'ఇదేదియో మాడనయియున్నది. దీనికాయభిమన్యు హాత్రకుగంపలియని వ్యాచ్య మోహముచే నన్నెప్పుడో కడతేర్చుటనట్లున్నది దైవమా !

రామ- (ఉభయులమధ్య తెరఁదీయుచున్నాఁడు)

లక్ష్మ - (లేటిచూపుగుండెలు చఱచుకొనుచు)

క॥ అయ్యాయెక్కడిపెండ్లిది
దయ్యంబునుగట్టిపెట్టఁ దగునామీకీ
వియ్యంబెట్టులఁ జేసిరె
నయ్యో! నాతోడహాస్యమాడుట తగునే? ॥
(తొందరపడుచున్నాఁడు)

దుర్యో- పుత్రకా! ఏమిట్లు భయపడియెదవు? మాకందఱకు దివ్యసుందరిగఁ గన్పట్టు శశిరేఖ నీకు దయ్యమెట్లయినదోయి? నిదురమత్తుననున్నట్లున్నావు. తెలివిఁదెచ్చికొనుము.

లక్ష్మ- (స్థిమితముగామరలఁజూచి) ఆఁ! ఏమియీచిత్రము! ఇప్పుడునాకన్నులకుఁబెద్దదయ్యంబుఁబోలెకన్పట్టి యింతలోనదివ్యసుందరిగమాఱినది! ఆహా! ఇప్పుడుచూడనాకన్నులుమిఱుమిట్లు గొనఁజేయుచున్నదీకన్నెచెన్ను! (అప్పుడదృశ్యపడి) నాయనలార! (గద్గదస్వరముతో)

చ॥ సరగునఁ బెండ్లిసేతుమనిసంతసమారఁగఁదెచ్చినన్నుభీ
కరమగుమీసముల్గలిగిగ్రక్కునఁబండ్లికిలించుకోతిఁకిఁ
పరునిగఁజేయఁబూనితిరె? వాహ్వారె! దండముమీకుఁబెండ్లికిఁ
ధరణిసజీవుఁడైననుగదాగృహదారసుతప్రియత్నముల్ ॥

దుర్యో-సభికులార! ఏమియీవింత? వెఱ్ఱియెత్తినవాడుంబోలె రోదనముసేయుచున్నాడు(తనలో)ఒకవేళనీచెలువ చెలువముఁజూచి మోహావేశముచేఁబరవశత నొందుచున్నాడేమో? (లక్ష్మణునితో) కొడుకా! నీవేయింతచేతఁగానిపనిసేయుచుంటివేమి? ఇటులుండినసభవారునగరే? ఇదిగోచూడుము! నీభార్యనిన్నుఁజూచియెట్లునవ్వుచున్నదో! తిన్నఁగాఁగూరుచుండుము.

లక్ష్మ- (మఱియుఁజూచితనలో) బలె! వెండియుసుందరాంగియయినది! సరే! ఇదియటులైనసాభయమటుండనిమ్ము నేనపారఁబడుచుంటెని. ఔర! మాటిమాటికిఁజూడఁగోరికపుట్టించుచున్నవీచేలియచూడ్కులు! (అంతలోనదిరిపడి) అయ్యయ్యో! ఏమిది? ఆఁ!ఉండుముండుము (పెద్దగొంతుతో) బాబో!నన్నుసింహముపాతవేసెదరా? నేఁబ్రదుకమీకిష్టములేదేనినన్నొక్కసారిగఁజంపరాదే? ఇంతహింసయేల

దుర్యో- పెద్దలార ! ఇతఁడెచ్చటనైన జడిసికొనియుండవచ్చును. మఱియుదృష్టిదోషము గూడతగిలియుండవచ్చును. కావునవేగమరక్షఁగట్టుండు.

రామ- నేనురక్షరేకుఁగట్టగలను నాకువేయిగదానికిదక్షిణరావలెను. (తనలో) నాకే మోఘూతనాశనమంత్రములు తెలియునని మోసపుచ్చి, యెందఱికురక్షలుగట్టి డబ్బుగుంజుకొనుచున్నాను !;

దుర్యో- (అప్పుడొకబంగారు నాణెమిచ్చుచున్నాఁడు)

రామ- (లక్ష్మణునిబుజమున మంత్రపూతమగురక్షఁగట్టి) లక్ష్మణా! ఇఁకభయములేదు స్తిమితపడుము.

లక్ష్మ- (స్తిమితముగాఁ గూరుచుండియట్టిటులయిత్రుళ్ళిపడి)

సుగంధి! కొండమచ్చు కొండమచ్చు గుబ్బుగుబ్బుమంచుబల్
కొండరీతివిక్రమించికొట్టవచ్చుచుండెహా
పిండియింతబొక్కచుండిపెద్దపెద్దగోళ్ళచేఁ
గండలన్నిలాగుచుండెఁగర్మమిట్టులయ్యెఁగా॥

(ఏడ్చుచున్నాఁడు)

అందఱును- (సంభ్రమించికలకలశబ్దములతోఁగొణుగుకొనుచున్నారు)

లక్ష్మ- (లేగినంతధైర్యముతోఁజూచితనలో) ఆహా! వింత వింతరుచులనీనుచున్నదీ చెలి యమోముఁదమ్మి! ఒకసారిదీనినాలింగనము జేసికొనినాదేహమును బవిత్రము జేసెదను. ఆవలనేమయినను గానిమ్ము (లేచిదొందరతో) హాశశిరేఖా! శశిరేఖ!

(అనికౌఁగలించుకొనఁబోవుచున్నాఁడు)

దుర్యో- (సరభసముగాలేచి చెయ్యిపట్టుకొని) కుమార! అబ్బ! ఏమియీకర్మము! నాకెంతటియవమానమును దెచ్చిపెట్టుచుంటివోయి!

గీ॥ రాజరాజనుబిరుదచేరమణకెక్కి
యఖిలజగమేలునాకపత్యంబవయ్యు
నక్కటా; చేలవై యిటులాచరింపఁ
జెల్లునే యెల్ల బంధులుఛీయనంగ?

లక్ష్మ- ఉండుముండుము. నీఛీలునుగీలును తప్పుచూతము. (చేయివిడిపించుకొని) శభాస్ అగుఁగాక! ఆతురముతోఁగౌఁగలించుకొనఁబోయి) ఇస్సీ!

అ, వె॥ జడలవయ్యామగుచుసాగిహమ్మను మను
మీఁదకుటికినెత్తిమీఁదమోది
పెదవులదరునట్లుపెద్దకేకలు వెట్టి
జీవనంబునీయసిద్ధమాయె॥

ఇఁకలేదాశ (దోసిలియొగ్గి విన్నబోయినముఖముతో)

క॥ భూతమ ! కొట్టనుకొట్టకు
చేతినిలడ్డూలుపంచినీకర్పింతున్
మాతకొకసారిచూపఁగ
నీతతిఁబోనిమ్ము వెనుకనింకటులయినన్॥

(అనితేదిఁపోఁబోఁగాఁగొందఱుపట్టికూలవైచి)నారు)

దుర్యో- రాధేయ ! నీవుగడుఁజాణుఁడవుఁబుద్ధి గలాఁడవు ఈమాయయేమో యోచింప
వుగదా !

క॥ తేఁపకుఁదేఁపకు లక్ష్మణాఁ
డీపగిదిని వెఱ్ఱియెత్తియేడ్చెదునిదియే
పాపము ! తెలియదు యీచెలి
రూపమువీక్షింపనిండు రుచిగలదయ్యున్॥

కర్ణ- (లేచిలక్ష్మణుని కన్నులు నీటితోఁగడిగి) ఈసారి సావధానముగాఁ జూడుమ
నాయనా ! (అని పెండ్లికొడుకుమోము బలవంతముగా పెండ్లికూఁతువైపుత్రిప్పు
చున్నాఁడు)

లక్ష్మ- (గట్టిగాఁజేతులురెండును గన్నులపైనొక్కికొని బిగబట్టుకొని యంగుసవలెఁగూ
రుచున్నాఁడు)

కర్ణ- (కోపహాసములతో) ఓయి లక్ష్మణ ! ఏమినీయవలక్షణములు.

మ॥ ప్రమదారత్నముచంద్రరేఖయిటులంబ్రార్థింపఁగాదానినీ
వమరంజేకొనకిట్లుమూర్ఖమతివై హాస్యాస్పదంబౌనటు
ల్విముఖత్వంబునఁగొంచముచ్చనియెడావెఱ్ఱెత్తెఁబో! కాకయా
కమలాక్షింతవరించిరాఁగఁదనమోక్షాలొడ్డువాఁడుండు నే॥

గీ॥ మందభాగ్యుఁడనీకిట్టిచుగువరొరకఁ

ప్రాప్తమున్నదిపోయెఁబో పాపకర్మ
తగదుమసమేమునీతోడఁ దఱలిరాఁగ
మాకుఁగూడను సిగ్గయ్యె మాటలేల॥

దుర్యో- (లక్ష్మణునిగడ్డముపట్టుకొని యనునయభావముతో) నాయనా ఇంకనొక్కసారి మాత్రము స్మితముగాఁ జూచివిడువుము. ఇఁక జూడవద్దులే. (బలవంతముగాఁ గన్నులువిప్పి ముఖము చిన్నదానివంకఁ ద్రిప్పుచున్నాఁడు).

లక్ష్మ- (ఎట్టకేలకు మెండిధైర్యము తెచ్చిపెట్టుకొని చూచి యెగిరి వెల్లికిలఁబడి కనురెప్పలల్లార్చుచుఁ జేతులుజోడించి)

సీ॥ ఎప్పుడుమీకేమి యెగ్గొనరించితినయ్య యీరీతినన్నలయించుటకును
పుట్టినదాదిగాఁ గట్టిగా మాటైన నేరుపనా చేయు నేరమేమి
అయ్యయో యిదియేటి తొయ్యలి మీరేఁ గనులజూడరుచేని గంద్రతనము
కటయుఁగమదరంగఁ గనులెఱ్ఱచేయుచు హుంకారమున మీఁదికుఱికి చీల్చ

గీ॥ దేహమంతయు రక్తప్రవాహమయ్యె
ప్రాణములకంత గతమయ్యె బాబులార
(నలుదెసలఁ జూచుచు దీనస్వరముతో)
తల్లిరో యిట్లు నేను వెతల్పడంగ
గర్భపుంజేపినీకైనఁ గరుణరాదే॥

(తనలో) ఆహా! ఎంతగతి సంభవించినది దైవమా! చిన్ననాటనుండియు నన్నతి ప్రేమతోఁ బెంచువీరందఱు నాకిట్టిప్రాణ హంతకులయ్యెద రనుకొనలేదుగదా. ఔరా! దుర్వార దైవదుర్విలాసము! ఇదికలయా? లేక యేదయిన మర్మమా కాదుకాదు ఇదంతయు నాపురాకృత కర్మము. ఎచ్చటికైనఁ బాఱిపోవుదమన్నను కఠినాత్ములగు వీరందఱు నొక్కుమ్మడి నన్నుఁబట్టి కూలవేయుచున్నారు బ్రహ్మపెట్టిన యీయువ యింతటితో సరికాఁబోలు నెవరితరము? ఇఁకఁజావు నిక్కంబు కానిమ్ము ఇప్పుడు నీనరక్షకుఁడగు భగవంతుని ధ్యానించుచుఁ బ్రాణముల విడువనగును ఇదియిహపరసాధకముగదా.

(ఆప్తత్స్వమయమునందైన నిరాళబ్రహ్మానుసంధానముతో)

ఉ॥ ఓకరుణాకటాక్ష సుగుణోదధి! యోశరణార్థిరక్ష! యో

దేహమున వస్త్రములు లేవు తేళ్ళును జెఱ్ఱులును దొడలనెక్కి కుట్టుచున్నవి వస్త్రములఁ బోయినవారి నెవ్వరో తోవలోన కడతేర్చిరఁట మాకర్మమిటులయినది.

—(*)అంతరిక్షమున.(*)—

గీ॥ ఓరి కురుకులపాంసన! యోరి మూర్ఖ
పాచికలఁ గావు రాజ్యంబు దోఁచికొనఁగ
నొక్క నిముసము నీవిట నుంటివేని
నాత్మజున కేమిగాని నీకగును పెండ్లి॥

(తెరలో)

"రామరామ! ప్రళయకాలమునాఁడు వోలెఁ గాఱుచీకటులు గ్రమ్మ ఘోరాకారమగు వనగహ్వరములు జొచ్చికొని యనేకదుష్టమృగములుత్పన్నములై బాధించుచుఁ బైనుండి ఱాళ్ళను బెంకులును బడుచున్నవిగదా! ఏమిబుద్ధి?"

అందఱును- తొందరపడకుఁడు మేము వచ్చుచున్నాము.

దుర్యో- ఏంత సిగ్గుపాటు! మనమిట్లూరకుండిన నిలువలేము ఓహో కౌరవయోధులార ? కర్ణా ధనుర్ధారులమై యీ పాపాత్ములఖండింతము రండు.

(అందఱు ధనుర్ధారులై నిష్క్రమించిరి)

ఇది పంచమాంకము.

శ్రీ

బలజా సౌభద్రీయము.

షష్ఠాంకము.

రంగముద్వారకాపురపునీరాటపురేవు.

(ఇద్దఱుపుర స్త్రీలు బిందెలుబుజములపైఁబెట్టుకొని ప్రవేశించుచున్నారు)

ప్రథమ- (చెవియొగ్గివిని) ఓసీ! పెండ్లివారింట నేదో పెద్దరొదగానున్నదేమే!

ద్వితీయ- నీవెఱుఁగ నేయెరుగవా? ఇదివఱకుజరిగిన దెంతచిత్రమొ!!

ప్రథమ- నేనుమాబంధుగులింటఁ బెండ్లికి వెళ్ళియిప్పుడువచ్చినాను. శశిరేఖకుఁబెండిలి యగు ననిమాత్రమువిన్నా (అధోక్త్రియందప్పుడు పెద్దపులులబారొకటి యట్టులబెదబెద పరుగెత్తిపోఁగాఁజూచి భయభ్రాంతచిత్తయైసొమ్మసిల్లి. అయ్యో! ఇదేమి? ఎప్పు డు నెఱుఁగనియీదుష్టమృగములు?

ద్వితీయ- ఇదే శశిరేఖపెండ్లి.

ప్రథ- మూర్ఖురాల! నాతోనీకుహాస్యముఁ జేః?

ద్వితీ- కాదే. నిశ్చయమే.

ప్రథ- పెండ్లివారివికూడఁదెచ్చినారాయేమి ?

ద్వితీ- (ఎంతోవిచారముగలగద్గదస్వరముతో) అవునమ్మా. వీంద్రమూలమునవేయువి వచ్చినవి. ఈయనలక్షణపుఁబెండ్లివారెచ్చట దాఁపరించిరో కాని మావాంద్ర క్రొత్తయల్లుఁడు మనుగుడుపునకు వచ్చివీధిలోనిలచుండగా పెద్దపెద్దరాళ్ళనగ్నము లెసరిసనలిగిపోయినాడు (పైఁటకొంగుతోఁగన్నీళ్లు దుడిచికొనుచున్నది)

(అప్పుడుమఱియొకసుందరిప్రవేశించుచున్నది)

త్రితీ- అమ్మలార! మీరుచెప్పుకొనునదిశశిరేఖపెండ్లిమాట లేగద!

ద్వితీ- అవునమ్మా.

తృతీ- అయ్యో! అక్కా! నిన్నమావారును బెద్దబాయి నెత్తిమీఁదబడి చచ్చువారేసుమీ! ఇంకను నాసూత్రపుబలిమిగట్టిగానున్నది గనుక నంగుళమాత్రము దాఁటినది. కాని, మాయావుమాత్రము ఎచ్చటను గానరాకున్నది. ఏదోపులివేసికొనిపోయినది కాఁబోలును (కన్నీరురాల్చుచు) అయ్యో! కుంచెఁడుపాలిచ్చుచున్నదమ్మా? నీళ్లత్రోడుకొనిపోవుచున్నది

ద్వితీ- పాపము! శశిరేఖయేమయినదో తెలియుటలేదఁట.

ప్రథమ- సఖీ! శశిరేఖ కనఁబడలేదనఁగా నాకుమిన్నుమీఁదబడినట్లున్నది. నాకు మంచి స్నేహితురాలుసుమా. ఈమాటవినినప్పటినుండియు నాకేమిఁయుదోఁచుటలేదు కాఁబట్టియొక్కసారిమనము పెండ్లివారింటికిఁబోయిచూచివత్తమా?

ద్వితీ- సరిసరి! అచ్చటికిమనముపోయిమరలఁబ్రాణములతో రాఁగలమా?

ప్రథమ-అట్లుకాదు నేనుగూడనున్నానుగనుక నవిమనజోలికిరావు నేనుకృష్ణునిపరిచారికనని యెఱుగుదువుగదా. మీదుమిక్కిలిశశిరేఖప్రాణస్నేహితురాలను, కానా? ఈ సంగతియేమిజరుగుచున్నదో చూచిరమ్మని రుక్మిణినన్నంపినది. ఒక్కసారిచూచివత్తమురా?

ఇద్దఱును-బిందెలక్కడదింపినడిచిపెండ్లివారిల్లుసమీపించివారు

(తెరలో) పెద్దకలకలము.

ద్వితీయ. ఔర! కౌరవయాదవులెంతలేసికష్టములుబొందుచున్నారు! అమ్మయ్యో! నేనురాను- ఆలోపలికిమనముపోవుట. యమద్వారముసొచ్చుటలాగున్నది.

ప్రథ- ఓసిభీరురాల! భయములేదురమ్మ (ముందుచూచి) ఓహోహో! బలరాముఁడిట్లే వచ్చుచున్నాఁడు ఆయనముఖమెంతదైన్యమును సూచించుచున్నదో మనమీయనకుఁగానఁబడకుండలోపలఁబ్రవేశింతమురమ్మ. (ఉభయులునుతొందరతోనిష్క్రమించిరి) (ఇదివిష్కంభము)

(అప్పుడునిరుత్సాహుఁడై విన్నఁబోయినముఖముతో బలరాముఁడు ప్రవేశించుచున్నాఁడు)

బల- (ఆకాశమువైపుతలయెత్తి) దైవమా! ఎంతకష్టముదెచ్చిపెట్టితివి! ఈవిపత్సముద్రము నెట్లుదాఁటుదును? (తలపంకిరించి) ఈమాయయంతయుఁ గృష్ణునకుఁ దెలియకమానదు. ఈవిషయములోఁ దాను తటస్థుఁడైయున్నాఁడు. (ప్రక్క-

కు(జూచి) సేవకా! కృష్ణునిని సాత్యకిని నేను రమ్మంటినని చెప్పుము.

సేవ- చిత్తము. (నిష్క్రమించెను.)

(అప్పుడు సేవకుని వెంటఁ గృష్ణుఁడును సాత్యకియుఁ బ్రవేశించుచున్నారు)

బల- (ఆతురముతోఁ గృష్ణునిఁ గౌఁగలించుకొని) తమ్ముఁడా?

మ॥ అకటా! యేమనిదూరువాఁడనిను గృష్ణాయిట్లునేనొంటిమై
బ్రకటారాతికృతప్రతారణభయభ్రాంతుండనై యుండనిం
తకతోరత్వముబూనఁదిన్న నవనీతంబంత నేమయ్యె! కొం
తకురాకుంటివి కేమి చెప్పుదును నానాదిక్కులంజూడఁగా
నొకచోదుప్పులుకొండముచ్చులెలుగుల్ వ్యాఘ్రంబులై నిల్వనీ
ముకచెంపల్ పగలంగఁగొట్ట నొకచో వ్యాళంబులాకుక్కమ్మడిం
బ్రకరాళోర్భటులుప్పతిల్లఁ దమజిహ్వల్ సాచిబాధింపవే
ఱొకచో జెఱ్ఱులువృశ్చికంబులును దాముత్సంగదేశంబులె
క్కికుఠారంబులఁజీల్చినట్లు తమకోర్కుల్ దీఱఁగుట్టంగనిం
కొకచో వ్యాఘ్రమృగేంద్రసంఘములు భూద్యోలోకముల్ తేఁపతే
పకఘూర్ణిల్లఁగఁగాండ్రుకాడ్రుమని బొబ్బల్వేటనిట్టట్టుదోఁ
చకవీథింబడనంతకంటెఁ దఱచైచటాగ్రమ్మను న్మాత్రమాం
సకబంధాస్థికశుక్లశోణితమలాసారంబులాకాశమూ
డికులోకంబునఁగూలినట్లుగురిసెన్ డీల్పోయియిట్లుంటిమో
వికచాంభోరుహ నేత్రవీఁ డెవఁడో యీవృత్తాంత మేమో వెసన్
సకలంబున్వినిపించిపోవఁగదవే సంకోచమింకేటికిన్॥

కృష్ణు- (ఏమియుఁ దెలియనివానిబోలె నూరకున్నవాఁడు)

బల- ఓయీ! క॥ ఇత్తఱి మేమిటు వెతలం
దత్తఱపడుచుండనబ్బె తప్పించుకకిం
చిత్తైనఁజింత సేయవు
మెత్తురెలోకులిదివిన్న మేదినిఁగృష్ణా॥

కృష్ణు- (కొంతకోపమును గొంతచిఱునగవును మొగంబునకు వన్నె పెట్టఁ గొంకొంకఁ జూచుచు)

ఉ॥ లోకులు మెచ్చరంచునను లోపము లెంచుటకేమి లోటు జ్యో
త్స్నాకర తుల్యసత్కృపసహజాప్రియపుత్రుఁ బ్రదానపాత్రునా,
నాకపపౌత్ర సద్గుణగణ ప్రతిభాసుచరిత్రుఁ బార్థరాజుం
బోకడపెట్టితు స్ఫనరుఁ బుత్రికనీయఁగనుద్యమింప నే
లోకులు నిన్ను మెచ్చిరొకొ లోకులు వారలెనన్న మెచ్చగన్

బల- (తలపంకించి) క్షతముపై క్షారము బెట్టినట్లు నాయిప్పటి యవస్థకు మఱింత వేదనము గలుగఁ జేయుటకు నిన్ను బిలువనంపలేదోయి నీకేమైన నీవిషయములో దెలిసి యుండిన వినిపింపుము కాని నాఁడు మఱియు సంతోషము.

కృష్ణ- సరే! నాకుఁ దెలిసినంత నేను జెప్పవాఁడ వినుము. నీవాడినకఠినోక్తులనుఁ గనలి యభిమన్యుఁ డర్ధరాత్రివేళఁ దనతల్లి నిద్రోడ్కొని తనపిత్రృజనముకడకుఁ బోవుటకై మహారణ్యములఁ బడిపోవుచుఁ గాలవశముచే భీమపుత్రుఁడగు ఘటోత్కచు నియాశ్రమముఁ జేరినాఁడు అచ్చట వారిరువురకును ఘోరయుద్ధమయినది- అప్పుడు వేదవ్యాసుఁడు ప్రత్యక్షమై వారిద్దఱకుఁగల బంధుత్వమును బ్రకటపఱచిపోయి నాఁడు.

బల- (తనలో) అయ్యో! ఈసన్యాసి వ్యాసుఁడేల దాఁపరించినాఁడో! వీఁడు రాకుండినఁ గడుజక్కగానుండి పోవునుగదా! పిట్టతగవు పిల్లి దీర్చినట్లుగానయి యుండును సరే విధియిట్లున్నది- (పైకి) తరువాత-

కృష్ణ- అటుపై నివారిద్దఱును సఖ్యపడి నంతట ఘటోత్కచుఁడు వారినరణ్యాగమనకారణమడుగ నభిమన్యుఁ డీసంగతి యంతయుఁ జెప్పినాఁడు- అప్పుడు వాఁడు మభీకర మగు క్రోధావేశంబున నాక్షణంబ యంబరవీధిని వచ్చి తనమాయచే శశిరేఖ నెత్తుక పోయి యచ్చట డించి వెండియుఁ దావచ్చి మాయాశశిరేఖయై ప్రవర్తించి యుండి పెండ్లికొడుకు నిన్ని పాట్లు పెట్టి తుదకిప్పటికి నివిడువకున్నాఁడు- అదిగాక నన్ను-

గీ॥ ఎఱిఁగి చేఁజేతఁ జేసినయిట్టిపనులు
తగుఫలంబులఁ గుడుపక తప్పిపోనె?
చెల్లెలిని క్రూరులాడి నిశీథమునను
వనములకుఁ దోలనింతేసి పనులు పుట్టె॥

బల- నేను శశిరేఖ నీయనంటిని గాని యర్ధరాత్రివేళ నడవులకుఁ బొమ్మనలేదుగా- కృష్ణా

శౌర్యము దెచ్చిపెట్టికొని కొడుకుతోఁ గలవియు లేనివియుఁ గొన్ని కొండెములుఁ గల్పించి చెప్పి మాఁపూఁది కిట్లుపోరాటమునకంపినది- (తలపంకించి) సరే! కానిమ్ము-

క॥ కట్టఁడి మైతాఁ బంపిన
బెట్టిదుఁ జోరకృష్ణుఁ డుపేక్షించక నా
కట్టెదుట నిల్చిపోరినఁ
బట్టి శిరము ద్రుంచి యమునివాసము చేతుఁ గాన్॥

నాయెదుటఁ బడక యిట్లులంబాపీథిని డాఁగియాడుచున్నాఁడు- గనుక వానిచే తలుసాగుచున్నవి- అయినం గానిమ్ము, సుభద్ర, తానెన్ని విధములఁ గకవికలు పడి ననుశరణువేఁడి సభిముఖ్యమకిచ్చువాఁడను గాను- ఇప్పుడయినా రాక్షసుఁడుండు వనమునకుఁబోయి నాకూఁతుఁ దెచ్చి లక్ష్మణునకొయిచ్చితిపెదను-ఇదిగో వెళ్ళుచున్నాను

నాఁగలియు, రోకలియుఁ దాల్చి పోవుచున్నాఁడు.

(అంతరిక్షమున)

గీ॥ మాయా! నీపుత్రి శశిరేఖమంజుగాత్రి
దివ్యగుణములు గనుకొంచి సవ్యసాచి
పుత్రునకుఁ బెండ్లిసేయుఁగఁ బూనియుండె
రింకనికేలనీవట్టి బింకమంత ॥

కృష్ణు- (అడ్డువచ్చి) అన్నయ్యా! అయ్యో! సోదరి యర్ధరాత్రివేళఁ గొడుకును దిక్కుఁజేసుకొని యడవులఁబడిపోవ నింతయైనయుఁ జింతసేయవు. ఇంకను దానియందే తప్పుగలదనియెదవు ఇది న్యాయముగాదే? నయము!!

ఆ॥ వె॥ ఏకగర్భజాతయైన ... చేసి
కొడుకుతోడ నడవులఁ బోల్పుకుండె
వెలవోసంగఁగాని చెల్లదో! లేకున్న
మాయపిన్నిపెద్దలెన్నరె ॥

అదిగాక నీవిప్పుడా ఘటోత్కచుని సంపఁ బోయితివేని సౌభద్రునిన్నున్న నీవెదుట నాఁకలిఁగొనిన బెబ్బులికి మేఁకపోతిని నట్టుగా, సంరంభ బలుఁడైన బ్రతుకు దృ ఢ్యుత్తర్ఫ్యోగము. వాఁడొక్కఁడుండేని యెంతపని- కలహాసనునివలన నీసంగతి

పాండవులకుఁ దెలియకమానదు. అనంతరము,

క॥ సూనాస్త్రుఁడైనపార్థుఁడిం
డీనినపులివోలెవచ్చి యెంతయుమనలం
బ్రాణంబులతోనింటికి
రానిచ్చెనె నీకుపట్టె భ్రమలింకేలా॥

(అదియునుంగాక)

సీ॥ పందికైపోరి ఫాలాక్షునోడించి పాశుపతముగొన్న బల్లిదుఁడు
ఆఖాండవంబేచి యగ్నిహోత్రుబుభుక్షసంతృప్తిజేసినశస్త్రవిదుఁడు
కాలకేయనివాతకవచులఘనపరాక్రములవిజయించినఘనబలుండు
శరణాగతత్రాణనిరతుఁడాఖండలనందనుఁడఖిలలోకసుందరుండు
నామదశకంబుచేకొన్నశ్రీమహితుఁడు
శత్రుజలధరసంఘఝంఝూసమీరుఁ
డార్తరక్షణపరుఁడచ్ఛకీర్తిధరుఁడు
పార్థుఁబోలంగఁగలరెయీవసుధనొరులు॥

అట్టిమహాభాగుండగు పార్థుఁడిపడనాడి తుచ్ఛుఁడగు దుర్యోధనుఁ జేకొనుట మత్తేభకుంభతట ఘనమాంసలంపటంబగు మృగేంద్రమును గేలిసేసి తెగులుగొంటికుక్కను చేకొన్నట్లయినది కంటె?

బల- (తనలో) అయ్యో! నేను వెనుకనతనియెదుటఁ గౌరవులనెంతయు స్తుతించి పాండవుల దూషించినాఁడను. దానికిప్పుడు నన్నితండు దెప్పిపొడుచుచున్నాఁడు. ఏమిసేయుదును. కోపమునకిప్పుడు సమయముగాదు. సామమునసాధ్యసాధనముగదా. కనుక నేనిప్పుడిట్లు నటించెదను. (పైకి) అవును! కృష్ణా! గతజలసేతుబంధనమునఁగార్యమేమి? తప్పక నాకూఁతును సౌభద్రునకెయిచ్చెదను. కావున నీయిష్టము వచ్చినట్లుచేసి యీయిడుములఁబాపుము.

(కొంచెమాలోచించి) సరే! ఈవాక్యమువంధ్యమగుఁగాక

(ఆకాశముజూచుచు)

గీ॥ ఓయిహైడింబమెచ్చితినీయసాధ్య
బాహుబలమునకెంతయుఁ బ్రాథజునకుఁ

గీ॥ తునిచ్చెదుమాయన్నకూర్మి మీఱ
చలముసాధించినావికఁజాలురమ్ము॥

(అంతరిక్షమున)

మత్తకోకిల॥ దీనలోకశరణ్యకేశవదేవదేవదయానిధే
శ్రీనివాసజనార్దనాహ్వయశిక్షితాసురమండలా
కానివాఁడనెనన్నుఁబిల్వకకామపాలుఁడుమౌనముం
బూనియుండఁగనెట్లురామదిబుద్ధిపుట్టునుమాధవా?॥

కృష్ణు- (బలరామునివైపుచూచుచున్నాఁడు)

బల- (తలపైకెత్తి)

గీ॥ ఓయిహైడింబమెచ్చితినీయసాధ్య
బాహుబలమునకెంతయుఁబాధఁజూపకుఁ
గూతునిచ్చెదనికనీదుకోపముణఁచి
చలముసాధింపఁబడెనికఁజాలురమ్ము।

క॥ పురజనులుబంధుజనులును
గరమునసంజెప్పరానికాఱులనిందిం
చిరివచ్చినబంధుగులను
మరియాదగనింతతోనమరలగనిమ్మీ॥

(అంతరిక్షమున)

మామా! నీవాక్యములు నాహృదయంగమములైనవి. కాని, నాతోడనీదు సఖ్యము గావలయు నేనియిప్పుడ యీగౌరవవంతులగు కౌరవోత్తములనూరు వెడలఁగొట్టింపుము.

బల- (అటునిటుచూచుచున్నాఁడు)

సాత్యకి- (రభసముతోలేచి) ఆపనినాది. అన్నా! నన్నుఁబంపుము. (నిష్క్రమించెను)

(తెరలో) ద్విపద॥ ఓరిదుర్యోధనయోరిసౌబలుఁడ
యోరిదుశ్శాసనయోరిబాహ్లీక
యోరిజయద్రథయోరిరాధేయ
యోరిద్రోణతనూజయోవృషసేన

పూర్వము నాసినీపుంజంబువోలె
గర్వమంతయుఁ బాసి గాసిలియిట్లు
మాయూరి పంచల మ్రగ్గంగ నేల
నాయువు మీకు లెస్సయ్యెఁ బోషింప
జీవించి మీరింటఁ జేరుడీ మీకు
వేవేలు శశిరేఖ పెండ్లికే నామె
తాఁ జెడ్డకోఁతి కాంతారము జెర్చు
నోఁజపక్కఁ గర్వంబు నెఱపరి మిట్లు
మీరు నేరకపోట మేలేలఁ గలుగు
దారుణనిర్ధూమధామ మైపోరె
కరుణించి మావాఁడు కదొగ్రిలుమనియెఁ
బరువెత్తుఁడిదె సందుహో సాత్త్వులార॥

బల- (తనలో) అయ్యో! సాత్యకి తనకోపమునంతయుఁ దీర్చుకొను చున్నాఁడుగదా.

సాత్యకి- (ఉత్సాహముతో మరలఁ బ్రవేశించి) అన్నా! మనవారప్పుడే హస్తినాపురి నిది రిగి చూతురుసుమా! పాపము! ఈపూట తిండియైన లేదు.

ఘటోత్కచుఁడు- (నిజరూపముతోఁ బ్రవేశించి) మామలార! వందనము. (రామకృష్ణుల కుసాష్టాంగము పడినాఁడు)

బల- నాయనా! నీవే నాయింతవిద్య చేసితివి? చాలసంతోషించితిని.

కృష్ణు- వత్స! పెద్దలయెడ నింతయనాజ్ఞాపము కూడునటోయి!

ఘటో- మామా! మేనమామబిడ్డయందల్లునకుఁగల స్వాతంత్ర్యమునకు మించు తప్పు నేఁజే యలేను. నన్ను మన్నించవలెను.

బల- భీమపుత్ర! సరే! త్వరగా శశిరేఖాభిమన్యులను బిలిపించి నాకూఁతును నాకంటఁజూ పుము నాయనా!

ఘటో- మీరు నాయాశ్రమమెప్పుడు చూతురు? మీరందఱు దయచేసి సుభద్ర నొప్పించి యందఱను వెంటఁగొని రావలయునని నాకోరిక.

కృష్ణు- అన్నా! అట్లేచేయుదము.

బల- సరే! నీయిష్టము మీరెట్లుచెప్పిన నట్లే

(అందఱు నిష్క్రమించిరి)

ఇది షష్ఠాంకము.

శ్రీ

బలజా సౌభద్రీయము.

సప్తమాంకము.

రంగము ఘటోత్కచాశ్రమము.

—*వనమలంకరించుచున్నద్దు పరిచారకులు ప్రవేశించుచున్నారు.*—

ప్రథ- కరిబలా! ఏమింత తొందరతోడి యుత్సాహముతో వనమలంకరించుచుంటివి.

కరి- సఖా! దీర్ఘదంష్ట్రా! ద్వారకాపురమునుండి మాఘటోత్కచుడును శ్రీకృష్ణుడును బలరాముడును లోనగువారు మనవనమునకీదినమున వచ్చెదరు. మనప్రభువుగారు ముందున న్నేగి వనమలంకరింపుమని చెప్పినందున వచ్చి చేయుచుంటిని యారంభము.

దీర్ఘ- ఇప్పుడు వారందఱును వచ్చి యేమిచేసెదరు?

కరి- సుభద్రాభిమన్యులను శశిరేఖను ద్వారకకు దోడ్కొనిపోయి యచ్చట శశిరేఖాభిమన్యులకు బరిణయము సేసెదరట.

దీర్ఘ- అయ్యో! చెడితిని! చెడితిని!! ఇక్కడ వివాహమగుననియుఁ గడుపునిండ నిచ్చటీఅ మెక్కవచ్చుననియు వేచియున్న నాకీయపకారము చేసినవారెవరో వాండ్రకడుపు!

కరి- ఛీ! నిర్భాగ్యుడ! నోరుమూసికొనుము. మనరాజుగారితో ద్వారకకు మనము మాత్రము వెళ్ళుమనుకొన్నావురా!

దీర్ఘ- (పట్టరాని సంతోషముతో) నాయనా! నీకడుపుచల్లగా నన్ను బ్రతికించినావోయి! (కౌఁగలించుకొనుచున్నాఁడు)

(తెరలో)

ఎవరక్కడ? ఇంద్రాదులు వచ్చుచున్నారు. పొండు.

(ఉభయులునిష్క్రమించిరి.)

ఇదివిష్కంభము.

(అప్పుడింద్రాదులు ప్రవేశించుచున్నారు)

ఇంద్రు- నారదగురువర్య ! మనమువచ్చి కడుఁదడవాయె. ఘటోత్కచుఁడు మనలఁగా ర్యారంభము సేయుచుండుఁడని తాఁజని యింకయు రాలేదు.

నారదు-(ప్రక్కకుచూచి) అదిగో ! మాటలోనే వచ్చుచున్నాఁడు తానొక్కరుఁడేకాక బలరామాదులను గూడ లాగికొని వచ్చుచున్నాఁడు ! బలరామునికిఁ దిక్కుతోఁచినది కాఁబోలును !

(బలరామ, శ్రీకృష్ణ, ఘటోత్కచులును మఱికొందఱును బ్రవేశించుచున్నారు.)

దేవేం- అయ్యా ! మీరందఱీ యాసనములఁదయసేయుఁడు.

అందఱు- (కూరుచున్నారు)

కృష్ణు- దేవరాజ ! ఈతీర్థమున నిన్నుఁజూడఁ గల్గితినిగదా !

దేవేం- దేవాదిదేవ ! మీరు సర్వదా మమ్ములను వేయికన్నులతోఁ జూచుచు నేయున్నారు. మాకు నిజముగా వేయికన్నులుండినను మిమ్మునను గనుఁగొన శక్యులముగాము. నాయదృష్టవశముచే మీదర్శనములభించి కృతార్థుఁడనైనాను. (సాష్టాంగము జేయుచున్నాఁడు)

కృష్ణు- (ఇంద్రునిఁ జేతులతో నాదరముగా లేవనెత్తి) ఘటోత్కచునితో నాయనా హైడింబ ! మనమాలస్యము చేయరాదు. సత్వరముగా సుభద్రాభిమన్యులను శశిరేఖను మఱియు నీతల్లి మొదలగు బంధువర్గమును రావించి శీఘ్రముగాఁ బ్రయాణము సాగింపుము.

ఘటో- చిత్తము ! సేవక ! మనవారినందఱను బ్రయాణముచేసి రావింపుము.

సేవ- మహాప్రసాదము ! (నిష్క్రమించెను)

సుభద్ర- (ప్రవేశించి) అన్న ! వాసుదేవ ! మీకుమీచెల్లెలునమస్కరించుచున్నది)

కృష్ణు- అమ్మా ! మనోరథ సిద్ధియగుఁగాక. మనయన్నగారిదిగో నిన్నుఁదోడ్కొని పోవ్వచ్చినారు !

సుభ- (విస్మయమును నటించి) ఔర !

సుగంధి॥ కూఁడుగుడ్డలైనలేక కుంపుచిట్లుకావలం

గోడువోయువారిఁ జూడ గోరిసీరియేలఁదా
వీడువాసియిట్లువచ్చె వింతదోఁచె నామదిన్
జూడువాఁడివీఁడ నెంత చుల్కనాదు రెల్లరున్ ॥

బల- అమ్మా ! సుభద్ర ! ‘‘బుద్ధిః కర్మానుసారిణీ’’ యనునట్లు నా కింతటియవస్థ కనిపెట్టియుండ నేనెట్లు నిన్నాదరించెదను ? ఇఁక జరిగినదానిని మఱచి పొమ్ము శశిరేఖ యెట్లయినను నీకోడలు. (చేయిపట్టుకొనుచున్నాఁడు)

కృష్ణ- చెల్లెలా ! నీకువచ్చిన గోడేమి మాకువచ్చినవాఁడేమి ? చూడు.

గీ॥ లోకమంతయు నేకమై డీకొనంగ
వీఁకఁ బీచమడంచెడు నీకుమాఱు
లేకమయి మూఁడులోకము లేలఁగఁ దగు
వారలుండఁగ నీకేటి వగపులమ్మ ॥

క॥ లోకములో నెవ్వరైనను
వీఁకను దుర్యోధనాది వీరులఁ గడిమిం
డీకొని జయించఁగలరే
నీకొడుకులు దక్కవంత నీకు మఱేలా ॥

సుభ- నీవు పాండవపక్షపాతివి గనుక నట్లు పొగడెదవు కాని- ఇదియంతయు నిజమా?

బల- అబ్బబ్బ ! ఏమిచెప్పెదవిఁక క్షమింపుము దల్లీ.

సుభ- అన్నయ్యా ! సీరాయుధ ! నీవు నాకోరికఁ జెల్లించెదవేని.

గీ॥ ఎఱిఁగియెఱుఁగక హైడింబుఁ డిట్లు చేసె
దీని మదిలోన నుంచక వానిఁ బ్రోచి
నీకొమార్తెను గొంపుపో నాకు మఱియు
నెచ్చులైనను గోడలు వచ్చుఁగాక ॥

కృష్ణ- అమ్మాయి ! పశ్చాత్తప్తచిత్తుల కెట్టిదోషములును రావెఱుచును. నీయన్న జరిగినదానికే విచారించుచుండ మఱింత దెప్పకుము. అదిగాక.

గీ॥ చెల్లెలా ! నీదుకోర్కెలు బల్లిదుండు
నగ్రసుతుఁడగు హైడింబు నతిబలమ్మున
డీకొఁగా నేఁడు వెతకెడు తీవయట్లె

పాదములనంటికొను భంగి సాదరమున ॥

(అప్పుడు, శశిరేఖాభిమన్యులును హిడింబయుఁ బ్రవేశించుచున్నారు)

శశిరేఖాభిమన్యులు- (అందఱకు నమస్కరించుచున్నారు)

అందఱును- త్వరగా దంపతులు కండు.

బల- (శశిరేఖశిరము ముద్దాడి సబాష్పగద్గదికముగా) అమ్మా!

గీ॥ నిదురలోనిన్నురక్కసుఁ డదిమిపట్టి
వనములకుఁ గొంచుపోవనీమనమునందు
నెంతచింతించితివో నన్ను నెంచియెంచి
యక్కటా! క్రూరకర్ముఁడ నైతినిగదె ॥

(కన్నీరు రాల్చుచున్నాఁడు)

శశి- (తనలో) అవును నిన్నెంచి యెంచి విచారించుచునేయున్నాను తండ్రీ!

అందఱు- కాలవశమట్లున్నది. సీరాయుధ! నీకుఁ దెలియనిదేమున్నది. నీవట్లు చింతింపఁ గూడదు-

కృష్ణ- మేఘవాహన! నారదాగులతో వచ్చి మనుమనికిఁ బెండ్లిచేయింపఁగోరెదను.

దేవేం- లోకేశ! లీలామానుష వేషివై భూలోకమున నవతరించిన యాదివిష్ణుఁడ వగు నీవు నన్నాజ్ఞాపించవలసియుండఁగాఁ గోరెదననవేల? (పరిక్రమించి) సేవక మాతలిని రథమాయిత్తము చేయుమనుము.

సేవ- చిత్తము (నిష్క్రమించెను)

మాతలి- (రథసహితుఁడై ప్రవేశించుచున్నాఁడు)

ఘటో- పూజ్యులార! రథము సిద్ధముగానున్నది మీరందఱునధిష్ఠించుటయే.

అందఱు-(రథమెక్కిరి)

సారధి- (రథమతివేగముతోఁ దోలుచున్నాఁడు)

ఘటో- వాసుదేవ! ఈయారంభమంతయు మీయాజ్ఞను బొందకయే చేసితిని నాకుది గులుగలుగుచున్నది.

కృష్ణ- వత్స!

చ॥ దిగులదర్భ్లేలనో యసుర ధీరమనంబుననన్నెయెంచుచు
త్యగణితవాయువేగమునసంబరవీధిని నాటరేయినీ

దగువనిదాటి మామకగృహంబుపయిన్వినయాంజలొగ్గిమా
యగశిశిరేఖడాంగిలిన యావదుదంతము నేనెఱుంగనే? ॥

క॥ ఓభీమపుత్ర ! వినుమీ
నీభీమపరాక్రమంబు నీశౌర్యంబీ
పాశ్రిభవమునధిక ధైర్యము
నీభువినన్యులకుఁగలదె యేటికిమాటల్ ॥

ఘటో- దేవా ! వసుధాధర కందరాబంధురంబగు సింహప్రతిశబ్దంబు మదవేదండంబులను దమడంచు చందమునఁ దమయనుగ్రహమే మామకసర్వానిష్టములను శమింపఁజే యనిష్టకామ్యములఁ బొందుచుంటిమి.

సారథి- (రథమాపి) అయ్యా ! ఇదిగో బలరామసౌధమునకు వచ్చితిమి.

బల- కృష్ణా ! ఈసుముహూర్తముననే పరిణయము గావించవలెను. శీఘ్రముగాఁ బెద్దలను బిలువనంపుము.

కృష్ణ- చిత్తము.

అందఱు-(రథావతరణముచేసి లోపలఁ బ్రవేశించినారు.)

రంగము.

——:*బలరామసౌధములోని పెండ్లిమంటపము.*:——

(శశిరేఖాభిమన్యులు పరిణయమైయొకరిశిరముపైనొకరు ముత్యంబులదోసిళ్లుజల్లి కొనుచున్నారు. తక్కినసభ్యులు యథాస్థానములఁగూరుచున్నారు.)

అభి- (శశిరేఖఁగ్రీకంటితోఁజూచి తనలో) ఔర ! ఏమి యీచిన్నదాని చెన్ను ! ఈ మెకు యౌవనము వచ్చినతరువాత నిప్పటికిగదా యీమెను జూచుభాగ్యమబ్బినది.

ఈపెకు:- గీ॥ పెట్టఁబడనియలంకార మట్టిమేనఁ
బుట్టియౌవన మాసవమునుగొనకయె
మదము మొదవ మనోజనియించె మగువవొల్చె
నంగజను మేతశేషుసముంచితముగ॥

క॥ జన్వనికమరెను మేలువ
హావ్వా ! వళిపంక్తికామఁడధిరోహింపన్
యౌవనపుశిల్పిగట్టిన

మవ్వపుఁబంగారుమెట్ల మాడ్కినినాభిన్ ॥

క॥ మృగములకులజ్జగలిగినఁ
దగనీచెలివేణిఁజూచి తప్పకచమరీ
మృగములుతమవాలంబులఁ
బగతోనీక్షించిప్రియము వాయవెతలఁపన్ ॥

క॥ సుందరమరాళగతిసాగ
సుందరిఁజేరంగనీవు సుందరినడకల్
మందరగిరిధిక్కృతకుచఁ
గుందరదన నెన్నబ్రహ్మ కుందరమగునే ॥

(తలపంకించి) విస్తారమేల ? సర్వోపమానవస్తుసమాహారమొక్కచో యథాస్థానముఁ బొందినదిమచ్చుజూపఁగోరి విధాతయీమెసృజింపఁబోలు !

ఉ॥ ఖ్యాతిగమత్తెపుంజదులఁ గాంతునిదేహముముంపఁబూనితాఁ
గౌతుకమొప్పముత్యములఁ గాంతమనోహరరక్తవర్ణమా
చేతధరింపనెట్టినయిచిమ్మఁగఁదెల్లని వైకనంబడున్
నాతివిచిత్రమెంతయును నాకపజాలమువోలెఁదోఁచెడున్ ॥

గీ॥ అతివపతికంటెజాణయౌననుచుజనులు
ముదితులై మెచ్చమితిలేనిముత్తెములను
మీఁదజల్లంగఁగ్రొక్కారుమెఱుపులేచి
మౌక్తికాసారమెడలించుమాడ్కిఁదోఁచె॥

కానిమ్ము! మాటిమాటికినన్నుమీఱఁదలఁచు నీచెలియుత్సవమున్ జూడ నొకక్షణంత వడినేనవిరమించెదను.

రామభట్లు- (సభవైపుచూచి) అయ్యావివాహమైనది ఇఁకపూజ్యులందఱు వధూవరులనాశీర్వచింపవలెను.

అందఱు- ఆయురారోగ్యసంతతైశ్వర్యసంపత్సుప్రవర్తనాసిద్ధిరస్తు. అనియక్షతలఁజల్లుచున్నారు.

సుభద్ర- (పరుగుపరుగునవచ్చి)

క॥ ఇంపగుపుత్రులుగలిగియు

సొంపగుకోడంద్రతోడసూర్యావధిగాఁ
బెంపునరాజ్యముసేయుచు
దంపతులుసుఖింతురిగాతతతసంపదతోన్॥

(అక్షతలుజల్లుచున్నది)

అందఱు- తథాస్తు.

దేవేం- వత్స! సౌభద్రి? ఇంకయునీకేమికావలెను?

అభి- తాత! త్రిదివస్పతి! లోకారాధ్యుఁడగు మామామశ్రీకృష్ణమూర్తియొక్కయు మీయొక్కయుననుగ్రహముచేఁ జిరకాంక్షితయగు శశిరేఖంజేపట్టితి. మఱియు నాకోరికయిది.

క॥ స్వామియగుకృష్ణునికృపం
గామితములువడయవలయుఁ గవిసజ్జనులెం
తో మహితసుగుణులై ఖరి
నీమహిరాజేలుఁగాఁతమీతిరహితగన్॥

దేవేం- నాయనా! సరే. ఇట్లగుగాక (భరతవాక్యము)

సీ॥ పరఘునాసహనులు, పరధనాపహరులు, పరదారగమనులువంచకులును
కల్లకథలుజెప్పికాసువీసములను స్తుతిజేసిలాగుడుసోమరులును
తెల్లనికాకియునల్లనిశౌంగయుఁ గలవననమ్ము మూర్ఖవ్రజంబు
న్యాయంబుదక్కయనాథజనంబుపై దండెత్తువీరయోధవ్రజంబు
మందుకైననులేకుండఁబోఁగిమఱియు
దయయుసత్యంబుశౌచంబుధర్మరతియు
నీతియునహింస, యింద్రియనిగ్రహంబు
పరజనోపకృతియుఁగల్గిపరగునట్టి
యుత్తమోత్తములిలవెలయుదురుగాక॥

(అందఱునిష్క్రమించిరి)

ఇదిశ్రీమదాపస్తంబసూత్ర, వాధూలసగోత్ర, కస్తూరివంశ,
పవిత్రసుబ్బరాయామాత్యపుత్ర, సద్విధేయ, శివశం
కరనామధేయప్రణీతంబైనబలజాసౌభద్రీ
యము సమాప్తము.

శ్రీ. శ్రీ శ్రీ